మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం

TGBIL/25/A0512

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

శనివారం
17 అక్టోబర్ 2026
పేజీలు : 6

@mvaartanews
www.mivaartanews.com


# పెండింగ్ లో ఉన్న అక్రిడేషన్ కార్డులు సత్వరమే మంజూరు చేయాలి.

- టి యు డబ్ల్యు జే టి జే ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ.
- జిల్లా కలెక్టర్ కు టి జె ఎఫ్ జర్నలిస్టుల బృందం వినతి.

**ఖమ్మం అక్టోబర్ 16 మీ వార్త ప్రతినిధి:**





ఖమ్మం జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు రెండవ విడత లో విడుదల కావలసిన అక్రిడేషన్ కార్డులను సత్వరమే మంజూరు చేయాలని టి యు డబ్ల్యు జే టి జే ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు డిమాండ్ చేశారు. ఖమ్మం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ను టి జే ఎఫ్ జర్నలిస్టుల బృందం శుక్రవారం కలిసి అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న పెద్ద పత్రికలు, మీడియం, చిన్న పత్రికలు, అదేవిధంగా కేబుల్ చానల్స్, డెస్క్ జర్నలిస్టులకు మంజూరు కావాల్సిన అక్రిడేషన్ కార్డులను సకాలంలో ఇవ్వకుండా ఐ అండ్ పి ఆర్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని, అక్రిడేషన్ కమిటీ సమావేశంలో తీర్మానం చేసిన కూడా ఇంతవరకు కార్డులు ఇవ్వకుండా జర్నలిస్టులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. దాదాపు జిల్లాలో 290 కి పైగా అక్రిడేషన్ కార్డులు ఇంకా మంజూరు కావాల్సి ఉందని, అనేక ఆటంకాలు సృష్టిస్తూ కార్డులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ పెండింగ్ లో ఉన్న అక్రిడేషన్ కార్డులను సత్వరమే మంజూరు చేయాలని అక్కడే ఉన్న డిపిఆర్ఓ గౌస్ పాషా ను ఆదేశించారు. కాలయాపన చేయకుండా సకాలంలో అక్రిడేషన్లు ఇవ్వాలని, కేబుల్, డెస్క్ జర్నలిస్టులకు, అదేవిధంగా బిగ్ పేపర్లకు, మీడియం, స్మాల్ పేపర్లలో ఇంకా పెండింగ్ లో ఉన్న వారందరికీ తక్షణమే అక్రిడేషన్లు మంజూరు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, మందుల ఉపేందర్, ప్రశాంత్ రెడ్డి, భాస్కర్, మందటి వెంకటరమణ, అక్రిడేషన్ కమిటీ సభ్యులు ఫోటోగ్రాఫర్ రాజు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కీ గోపి,ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, పానకాలరావు, ప్రభాకర్ రెడ్డి,జీవన్ రెడ్డి, రేపాక యాదగిరి, నగర కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు యలమందుల జగదీష్, కరీష అశోక్, జిల్లా నాయకులు మోహన్, కె.వి, సాయి, కళ్యాణ్, నాగరాజు, తిరుపతిరావు, ఉల్లోజు రమేష్, గౌరీ శంకర్, మహిళ ప్రతినిధులు రోజా, మాధవి, కిరణ్మయి, రవి, పెంటి వెంకటేశ్వర్లు, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

# లాటరీ విధానంలో పారదర్శకంగా కల్లూరు 2బి బార్ కేటాయింపు.

- ఒక బార్ కేటాయింపు కోసం మొత్తం 325 దరఖాస్తులు.
- వీడియో రికార్డింగ్ మధ్య పారదర్శకంగా డ్రా ఆఫ్ లాట్స్ నిర్వహణ.
- లాటరీలో చుంచుపల్లికి చెందిన చావా తరుణ్‌కు బార్ కేటాయింపు.
- కలెక్టరేట్‌లో లాటరీ ద్వారా బార్ కేటాయింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.

**ఖమ్మం అక్టోబర్ 16 మీ వార్త ప్రతినిధి:**





ఖమ్మం జిల్లా కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని ఒక 2బి బార్ కేటాయింపు ప్రక్రియను లాటరీ విధానంలో పారదర్శకంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ సమక్షంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో బార్ కేటాయింపు కోసం డ్రా ఆఫ్ లాట్స్ నిర్వహించారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని ఒక 2బి బార్ కేటాయింపు కోసం మొత్తం 325 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. లాటరీ ప్రక్రియలో భాగంగా ప్రతి దరఖాస్తుదారుకు కేటాయించిన టోకెన్ నంబర్‌ను నాణెంపై ప్రదర్శించి, ఆ నాణేలను ఒక స్టీల్ బాక్స్ లో ఉంచారు. అనంతరం బాక్స్ లో నుంచి ఒక నాణేన్ని తీసి విజేతను ఎంపిక చేశారు. లాటరీ ప్రక్రియను పూర్తి పారదర్శకతతో నిర్వహించామని ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా ప్రతి దశను వీడియో రికార్డింగ్ చేసినట్లు తెలిపారు.దరఖాస్తుదారులకు సమాన అవకాశాలు కల్పించే విధంగా నిబంధనల ప్రకారం డ్రా నిర్వహించామని, ఈ లాటరీలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లికి చెందిన చావా తరుణ్ తండ్రి శ్రీనివాస్ రావు కు డ్రా వచ్చిందని ఈ విధంగా లాటరీ ద్వారా బార్ కేటాయింపు ప్రక్రియను నిర్వహించామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి. సోమిరెడ్డి, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి బి. జానయ్య, ఎక్సైజ్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి రైజర్ల రోడ్డు డైవర్షన్‌తో ప్రజలకు ప్రాణసంకటం.

- అసంపూర్తి రహదారిపైనే రాకపోకలా.?
- ప్రజల భద్రత కంటే సింగరేణి అవసరాలే ముఖ్యమా.?
- ప్రమాదం జరిగాక స్పందిస్తారా.. ముందే మేల్కొంటారా?

**సత్తుపల్లి అక్టోబర్ 16 మీ వార్త అర్ సి:**

సత్తుపల్లి ప్రాంతంలో సింగరేణి రైజర్ల రోడ్డు డైవర్షన్ వ్యవహారం ఇప్పుడు ప్రజల భద్రతపై తీవ్ర ప్రశ్నలను లేవనెత్తుతోంది. రహదారి నిర్మాణ పనులు పూర్తికాకముందే వాహనాల రాకపోకలకు అనుమతించడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి అవసరాల కోసం చేపట్టిన రోడ్డు డైవర్షన్‌లో సామాన్య ప్రజల ప్రాణాలకు భరోసా ఏదని ప్రశ్నిస్తున్నారు. నిత్యం ఈ మార్గంలో ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, ఇతర వాహనదారులు ప్రమాదాల భయంతో ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్నారా?**

అసంపూర్తిగా ఉన్న రహదారిపై వాహనాలను అనుమతించడం ఎంతవరకు సమంజసం? రోడ్డు నిర్మాణం పూర్తికాకుండానే డైవర్షన్ ఎందుకు ఏర్పాటు చేశారు? వాహనదారుల భద్రతకు తీసుకున్న చర్యలేమిటి? అంటూ స్థానికులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు.

**సింగరేణి అధికారులూ.. ప్రజల ప్రాణాలకు బాధ్యత ఎవరిది?**



బొగ్గు ఉత్పత్తి, రవాణాతో పాటు పరిసర ప్రాంతాల ప్రజల భద్రతను కూడా సింగరేణి యాజమాన్యం పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. అభివృద్ధి పేరుతో చేపట్టే పనులు ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా ఉండకూడదని స్థానికులు కోరుతున్నారు.

**ప్రమాదం జరగకముందే స్పందించాలి..**

సంబంధిత అధికారులు తక్షణమే రైజర్ల రోడ్డు డైవర్షన్‌ను పరిశీలించి, నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అప్పటివరకు హెచ్చరిక బోర్డులు, రాత్రివేళల్లో తగిన లైటింగ్, రక్షణ చర్యలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# సారధి నగర్‌లో ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం.

- సారధి నగర్‌లో ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం.
- శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 2,000 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ.

**ఖమ్మం,అక్టోబర్ 16,మీ వార్త ప్రతినిధి.**

ఖమ్మం నగరంలోని 46వ డివిజన్ సారధి నగర్‌లో శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా, 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుమారు 2,000 మంది భక్తులు పాల్గొని అమ్మవారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ మాట్లాడుతూ, మహిళలే కమిటీ సభ్యులుగా ఉండి ఉత్సవాలను ముందుండి నడిపించడం ఎంతో సంతోషకరమని అన్నారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఉత్సవాలను నిర్వహిస్తూ, అన్నదానం వంటి సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు సేవ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలను నిర్వహించడం సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందించడానికి దోహదపడుతుందని తెలిపారు.మహా అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలు చొప్పరపు ఫణీంద్ర, ఝాన్సీ రాణి లను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. భక్తులకు అన్నప్రసాదం అందించేందుకు ముందుకొచ్చిన దాతల సేవాభావం ఆదర్శనీయమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని



ఆకాంక్షించారు.శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందుతున్నారు. మహా అన్నదాన కార్యక్రమం భక్తుల మధ్య ఆధ్యాత్మిక వాతావరణాన్ని, సేవాభావాన్ని మరింత పెంపొందించింది.

ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పూజారి రాజు, అంబటి రామకృష్ణ, దగ్గు ఆనంద్, మల్యాల లక్ష్మణ్, హనుమాన్ సింగ్, మన్నే నరేష్, వంగల రోహిత్, బైరి లక్ష్మీ, దగ్గు జయమ్మ, దుర్గ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కమిటీ సభ్యులు, దాతలు, స్థానిక భక్తులు సహకరించారు.

## కిష్టారం ఓసీలో దుర్గామాతను దర్శించుకున్న ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు.

**సత్తుపల్లి అక్టోబర్ 16 మీ వార్త ఆర్ సి:**



కిష్టారం ఓసీలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం దుర్గామాత అమ్మవారిని ఐఎన్‌టీయూసీ సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కిష్టారం ఓసీ ఫిట్ సెక్రటరీ షణ్ముఖాచారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ, దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఎల్లవేళలా ఉండాలని, కార్మికులు, వారి కుటుంబ సభ్యులతో పాటు ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. సింగరేణి కార్మికులందరినీ అమ్మవారు చల్లగా చూడాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సంతోషాలు నిండాలని ఆకాంక్షించారు.అనంతరం నిర్వహించిన సహపంక్తి భోజన కార్యక్రమంలో కోటేశ్వరరావు పాల్గొని నాయకులు, కార్మికులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ బుడిగం రామకృష్ణ, దేవదాస్,బ్రాంచ్ సెక్రటరీ మురళీకృష్ణ, అసిస్టెంట్ సెక్రటరీ కేడం కోటేశ్వరరావు, జగదీష్, అరుణ్, సంతోష్, రాంచందర్ నాగేంద్ర, వినోద్, వెంకటేశ్వర్లు, అధిరెడ్డి వెంకటేశ్వర్లు, కొంటూ సుధాకర్, రఫూఫ్, భాస్కర్, దొంతమళ్ల శ్రీను, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## విజయ కాలనీలో సీపీఎం పార్టీ సభ్యుడు మడకం శ్రీను మృతి.

- పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళులర్పించిన సీపీఎం నాయకులు.

**చర్ల అక్టోబర్ 16 మీ వార్త ప్రతినిధి:**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం విజయ కాలనీ గ్రామానికి చెందిన సీపీఎం పార్టీ గ్రామ శాఖ సభ్యుడు మడకం శ్రీను అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి పట్ల సీపీఎం నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా సీపీఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చ రామారావు మడకం శ్రీను భౌతికకాయంపై పార్టీ జెండాను కప్పి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మడకం శ్రీనుకు పార్టీపై ఎనలేని విశ్వాసం ఉండేదని, పార్టీ నిర్వహించే కార్యక్రమాలకు క్రమం తప్పకుండా హాజరవుతూ పార్టీ అభివృద్ధికి తన వంతు సహకారం అందించేవారని గుర్తు చేసుకున్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని పేర్కొంటూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మహిళా మండల కన్వీనర్ ఉదుగుల షారోను, వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యుడు శ్యామల కాంతయ్య, గిరిజన సంఘం మండల అధ్యక్షురాలు వరదల వరలక్ష్మి, మడకం శ్రీను కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## జూనియర్ సివిల్ జడ్జిలుగా ముగ్గురు.

- ఎంపికైన జిల్లా న్యాయవాదులు.







**సత్తుపల్లి అక్టోబర్ 16 మీ వార్త ఆర్ సి:**

తెలంగాణ హైకోర్టు గురువారం జూనియర్ సివిల్ జడ్జిలుగా ఎం పికైన వారి జాబితాను విడుదల చేసింది. ఈమేరకు జిల్లా నుంచి ముగ్గురు ఎంపికయ్యారు. వీరిలో ఇద్దరు న్యాయ వాదుల కుటుంబ నేపథ్యం ఉన్న వారే కావడం, విశేషం. అనుదీప్, హనీషా, పూస, మానసన్యాయవాదులు, జడ్జిల కుటుంబాలు జూనియర్ సివిల్ జడ్జిగా సత్తుపల్లికి చెందిన న్యాయ వాది మంత్రిప్రగడ వెంకట బాలసాయి నరసింహ అనుదీప్ ఎంపికయ్యారు. ఆయన హైదరాబాద్లో కొంతకాలంగా న్యాయవాద వృత్తిలో కొన సాగుతున్నారు. అనుదీప్ తండ్రి దివంగత మంత్రి ప్రగడ వెంకట సత్యనారాయణ కూడా న్యాయవాది కాగా, ఆయన తల్లి రజనీకుమారి దేవాదాయ శాఖలో ఈఓగా విధులు నిర్వర్తిస్తున్నారు. అలాగే, సత్తుపల్లి మండలం కాకర్లపల్లికి చెందిన కొత్తపల్లిపద్మజ కాలంగి వెంకటేశ్వరరావు దంపతుల కుమార్తె హనీషా సైతం జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. ఆమె తండ్రి వెంకటేశ్వరరావు సత్తు పల్లి కోర్టులో న్యాయవాదిగా పనిచేయగా, ప్రస్తుతం విశాఖపట్నం కోర్టులో 15వ ఏడీజేగా ఉన్నారు. ఇక ఖమ్మం రూరల్ మండలానికి చెందిన పూస మానస కూడా జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. ఆమె ఖమ్మం కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తు న్నారు. జిల్లా నుంచి ముగ్గురు జడ్జిలుగా కావడంపై ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు యడ్లపల్లి రమేష్, కొప్పుల రవి, ఉపాధ్యక్షుడు షేక్ జానీమియా, సత్తుపల్లి అధ్యక్షుడు కూకలకుంట రవి, న్యాయవాదులు అభినందించారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం.

- కనకదుర్గ అమ్మవారి ఆలయంలో అన్నదాన కార్యక్రమం.
- ప్రారంభించిన కంచర్ల హిమశ్రీ 18 వ డివిజన్ కార్పొరేటర్.

కొత్తగూడెం అక్టోబర్ 16 మీ వార్త ఆర్ సి:



శుక్రవారం పంజాబ్ గడ్డ ఇందిరమ్మ కాలనీ 18వ డివిజన్లో శ్రీ కనకదుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన 18 వ డివిజన్ కార్పొరేటర్ కంచర్ల హిమాశ్రీ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య మాట్లాడుతూ అన్నదానం చేయడం వలన ఎంతోమంది నిరుపేదలు కడుపునిండా తిని ఆకలని తీర్చుకోవటానికి ఉపయోగపడుతుంది అలాగే అన్నం పరబ్రహ్మ స్వరూప అని పెద్దలంటా ఉంటారు అన్ని దానములో కన్నా అన్నదానం మిన్నని శాస్త్రాలు చెబుతా ఉన్నాయి ప్రతి ఒక్కరు కూడా ఉన్నదాంట్లో నిరుపేదలకు అన్నదానం చేయడం వలన అనేకమంది పేదలకి ఉపయోగపడతా ఉంది ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పాటి మోహన్ రావు, మండల రాజేశ్వరరావు, రాజాని దేవదాస్, నెంద్రా కృష్ణ, అనిల్, పవన్ కుమార్, చప్పిడి కోటేశ్వరరావు, రాకేష్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కారేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా వేపకాయల బతుకమ్మ వేడుకలు



కారేపల్లి, అక్టోబర్ 16: మీ వార్త ప్రతినిధి

సింగరేణి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో బి. పద్మ ఆధ్వర్యంలో వేపకాయల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామపంచాయతీలకు చెందిన మహిళా కార్యదర్శులు ఈ వేడుకల్లో పాల్గొని బతుకమ్మలను పేర్చి, సంప్రదాయబద్ధంగా సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఉత్సాహంగా నిర్వహించారు.

## విద్యుత్ వైరు తెగిపడి పాడి గేదె మృతి

-ప్రమాదకరంగా మారిన విద్యుత్ వైర్లు
-బాధిత రైతును ఆదుకోవాలని స్థానికుల డిమాండ్

కారేపల్లి, అక్టోబర్ 16: మీ వార్త ప్రతినిధి



విద్యుత్ వైరు తెగిపడి పంట పొలంలో మేత మేస్తున్న పాడి గేదె మృతి చెందిన ఘటన కారేపల్లి మండల పరిధిలోని చీమలపాడు గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన భాగం వెంకటేశ్వర్లు తన పాడి గేదెలను పంట పొలంలో మేపుతుండగా మధ్యాహ్నం 12 గంటల సమయంలో విద్యుత్ వైరు తెగి కిందపడింది. దీంతో మేత మేస్తున్న గేదెలకు విద్యుత్ వైరు తగలడంతో ఒక పాడి గేదె అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు లక్ష రూపాయలు విలువచేసే గేదె మృతితో రైతుకు ఆర్థికంగా నష్టం వాటిల్లింది. పాడి గేదెపై ఆధారపడి జీవనం సాగిస్తున్న బాధిత రైతును ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులు ఆదుకోవాలని, మృతి చెందిన గేదెకు తగిన పరిహారం అందించి న్యాయం చేయాలని స్థానికులు డిమాండ్ చేశారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా విద్యుత్ శాఖ అధికారులు గ్రామీణ ప్రాంతాల్లోని విద్యుత్ లైన్లను తనిఖీ చేసి, తెగిపోయే ప్రమాదం ఉన్న వైర్లకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

## సరస్వతీ దేవి అలంకారంలో దుర్గామాత దర్శనం

- లింగం బంజరలో అన్నప్రసాద వితరణ

కారేపల్లి,అక్టోబర్ 16: మీ వార్త ప్రతినిధి

సింగరేణి మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాల్లో శుక్రవారం అమ్మవారు సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ లింగం బంజరలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద కారేపల్లి విశాల సహకార పరపతి సంఘం మాజీ డైరెక్టర్ సూరపరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. దుర్గామాత మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ అమ్మవారి సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో నిర్వాహక కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలి

- గ్రామ సర్పంచ్ కార్యదర్శి

కారేపల్లి అక్టోబర్ 16 మీ వార్త ప్రతినిధి



గ్రామపంచాయతీకి ఆదాయ వనరులు అందించే ఇంటి పన్నులను ప్రతి ఒక్కరూ చెల్లించాలని రా ఓజి తండా గ్రామ సర్పంచ్ బాలు నాయక్ పంచాయతీ కార్యదర్శి కొండపల్లి అనిల్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని రావోయి తండా పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఇంటి పన్నుల చెల్లింపు పై సమీక్ష నిర్వహించారు. పలువురు గ్రామస్తులు ఇంటి పన్ను బకాయిలను చెల్లించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగత సంవత్సరం, లాగా ఈ సంవత్సరం, అందరూ తప్పనిసరిగా, ఇంటి పన్నులు చెల్లించి, గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని, జిల్లా అధికారుల ఆదేశాల ప్రకారం 2026-27 సంవత్సరానికి సంబంధించి, అందరూ పనులు చెల్లించాలని తెలిపారు. పంచాయతీలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. రహదారుల పక్కన చెత్త చదరం వేయవద్దని పంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడు తడి పొడి చెత్తని వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాల్లో విద్యుత్ సబ్ స్టేషన్లను పరిశీలించిన టీజీ ఎన్‌పీడీసీఎల్ సీఎండీ.

ఖమ్మం అక్టోబర్ 16 మీ వార్త ప్రతినిధి:





విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని, ముందస్తు ప్రణాళికతో విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేయాలని టీజీ ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్ణాటి వరుణ్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా పరిధిలోని పలు విద్యుత్ సబ్‌స్టేషన్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఖమ్మం సర్కిల్ పరిధిలోని 132/33 కేవీ అరెంపుల, కూసుమంచి, 132 కేవీ అన్నారుగూడెం, 33 కేవీ ఏన్కూర్ సబ్‌స్టేషన్లను సందర్శించి విద్యుత్ సరఫరా పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా సబ్‌స్టేషన్లలో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల పనితీరు, నిర్వహణ చర్యలు, విద్యుత్ సరఫరా స్థితిగతులను పరిశీలించారు. వినియోగదారులకు నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేలా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. రాబోయే సీజన్‌లో నిర్మాణ పనుల్లో జాప్యం కారణంగా రైతులు, వినియోగదారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఒక వేళా క్షేత్రస్థాయిలో ట్రాన్స్ఫార్మర్లు ఫెయిల్ అయినా వెంటనే ట్రాన్స్‌ఫార్మర్లను త్వరితగతిన మార్చాలని, రైతులకు అదనపు మోటార్ల వినియోగం వల్ల కలిగే సమస్యలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకునేలా వినియోగదారులకు సూచనలు చేయాలని తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే స్పందించి సరఫరాను పునరుద్ధరించాలని అధికారులకు స్పష్టం చేశారు. సీఎండీ వెంట ఎస్ ఈ శ్రీనివాసచారి, డి.ఈ ఖమ్మం రూరల్ నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞానమే సమాజ హితం, అనుభవాలే పాఠాలు ఘనంగా యస్ ఆర్, బి జీ యన్ ఆర్ కళాశాల అపూర్వ సమ్మేళనం.

- పలువురు పూర్వ విద్యార్థుల ప్రముఖుల సందేశం.

ఖమ్మం అక్టోబర్ 16 మీ వార్త ప్రతినిధి:






జ్ఞానమే సమాజాన్ని సరైన మార్గంలో నడిపించే ఇంధనం అని, అనుభవం పాఠాలే విలువైన సంపద అని వివిధ రంగాల్లో ప్రవీణులైన యస్.ఆర్,బిజీయన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థులు , మేదావులు ఉద్ఘాటించారు. యస్ ఆర్,బి జీ య న్ ఆర్ కళాశాల ఆడిటోరియంలో పూర్వ విద్యార్థుల సంఘం అద్వర్యంలో ఆ సంఘం అధ్యక్షుడు కవి, సీనియర్ జర్నలిస్టు నల్లమోతు తిరుమలరావు ఎన్.తిర్మల్ అధ్యక్షతన జరిగిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనంలో పలువురు ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు. విద్యార్థి సంఘం పూర్వ అధ్యక్షులు, మధిరమాజీ శాసన సభ్యులు కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ కళాశాల ఏర్పాటులో ఆనాటి రాజకీయ ప్రముఖులు చేసిన కృషిని ప్రశంసించారు. తనకు కళాశాల వాతావరణమే రాజకీయ పాఠాలు నేర్పింది, ఎదగడానికి తోడ్పడింది అన్నారు. బహుళజాతి బయోటిక్ పరిశోధన సంస్థ సిఇఒ ప్రముఖ శాస్త్రవేత్త నేదునూరి నర్సింహారావు మాట్లాడుతూ శాస్త్ర జ్ఞానం సామాన్యుడికి ఉపయోగం పడినప్పుడే ప్రయోజనం ఉంటుందన్నారు. ఈ కళాశాల ఇచ్చిన స్ఫూర్తి నన్ను శాస్త్రవేత్తగా నిలబెట్టింది అన్నారు. తొలిదశ తెలంగాణా ఉద్యమ కారుడు ముజఫరుద్దీన్ మాట్లిడుతూ తొలిదశ తెలంగాణా ఉద్యమంలో జైళ్ళకెళ్ళి అనేక త్యాగాలు చేసినా మాలాంటి అసలు సిసలైన ఉద్యమకారులను సమాజం గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ కార్టూనిస్ట్ వేణుగోపాల్ మాట్లాడుతూ పేదరికంలో ఉన్న తనకు ఒక హోదా కల్పించిన కళాశాల తల్లి లాంటిదని అన్నారు. రిటైర్డ్ జడ్జి మదార్ మాట్లాడుతూ ఈ కళాశాల పేద కుటుంబాలకు జ్ఞాన ప్రదాయినిగా నిలిచిందని అన్నారు. రిటైర్డ్ ఎడిషనల్ యస్పి కె.సీతారాములు మాట్లాడుతూ సామాజిక స్ఫూర్తి రగిలించడంలో కళాశాల అగ్రభాగాన ఉందని అన్నారు. హైకోర్టు న్యాయవాది కడారు ప్రబాకర రావు మాట్లాడుతూ కళాశాల ఉద్యమాలు చరిత్రను వివరించారు. ప్రముఖ రచయిత జీవన్ మాట్లాడుతూ ఈకళాశాల1970 దశకంలో రెండు ఉద్యమాలకు నేతృత్వంవహించిందని అన్నారు. విలువలు, విప్లవాలు అద్దం పట్టిన విద్యార్థి ఉద్యమాలు స్ఫూర్తి దాయకం అన్నారు. సన్మాన గ్రహీతలు అడ్వకేట్ జహీర్ ఆలీ, విద్యావేత్తలు శివ రామయ్య, సి.బాబూరావు, కళాకారులు యం. పుల్లయ్య,పమ్మిరవి, ప్రముఖ కవి మువ్వా. శ్రీనివాసరావు, అడ్వకేట్ వెల్లంపల్లి నరేంద్ర స్వరూప్, నాళ్ళ బానూచందర్ క్రీడాకారులు పిల్లి రాజు,కార్మిక నేత ఆవులు నాగేశ్వరరావు, జర్నలిస్టు ప్రముఖులు కట్టెకోల చిన నరసయ్య, యస్టీవి జర్నలిస్టు భూపాల్, కెరటం ఛానల్ వనం నాగయ్య, దగ్గుల మాధవరెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త కుంచకర్ర నగేష్, డాక్టర్ బాబ్జాన్ తదితరులు ప్రసంగించారు. సమావేశం ప్రారంభంలో ఇటీవల మృతి చెందిన కళాశాల పూర్వ విద్యార్థులైన కుతుంబాక బస్వ నారాయణ, బాణోత్ మదన్ లాల్, రాయల చంద్రశేఖర్, శ్రీనివాసరావు, చావాశ్రీహరి, చల్లా శంకర్, ఇల్లూరు సైదులు, సింహాచార్య, లెక్చరర్ బివి రామారావు మృతికి సభ రెండు నిముషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. సంతాప సందేశం సయ్యద్ ఇస్మాయిల్ చదివి వినిపించారు. సమావేశంలో పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి వీరెల్లి ఆనంద్ కుమార్, యస్ మణిభూషణాచారి, పూదుగు వెంకటేశ్వర్లు, గోపి శెట్టి వెంకటేశ్వరరావు, ఆలేటి శ్రీనివాస్ తదితరులు ప్రసంగించారు. సమావేశంలో పమ్మిరవి , రామలక్ష్మణ్ ఆటాపాటా కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 4గంటలవరకు పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం నిర్వహించబడింది. సుమారు 500మంది కళాశాల పూర్వ విద్యార్థులు ఈకార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యారు.

# జాతీయ ఆయుష్ మిషన్ క్రింద 7 పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం.

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.
- ఖమ్మం జిల్లాలో ఆయుష్ విభాగంలో వివిధ పోస్టుల భర్తీ.
- అక్టోబర్ 19 నుంచి 26 వరకు దరఖాస్తుల స్వీకరణ.
- దరఖాస్తులను ఐడీఓసీ ఇన్‌వార్డ్ సెక్షన్‌లో అందజేయాలి.

ఖమ్మం అక్టోబర్ 16 మీ వార్త ప్రతినిధి:

ఖమ్మం జిల్లాలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆయుష్ ఆధ్వర్యంలో జాతీయ ఆయుష్ మిషన్ క్రింద పబ్లిక్ హెల్త్ ప్రోగ్రామ్స్ నిర్వహణకు వివిధ పోస్టుల భర్తీ కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 7 పోస్టులను భర్తీ చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో పీజీ అర్హత కలిగిన ఆయుష్ మెడికల్ ఆఫీసర్ పోస్టు ఒకటి, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ పోస్టులు మూడు, డైటీషియన్ పోస్టు ఒకటి, సైకోసోషల్ కౌన్సెలర్ పోస్టు ఒకటి, యోగా ప్రొఫెషనల్ పోస్టు ఒకటి ఉన్నాయని తెలిపారు. పోస్టులను బట్టి నెలకు రూ.60,000 చొప్పున పీజీ అర్హత కలిగిన ఆయుష్ మెడికల్ ఆఫీసర్‌కు, రూ.40,000 చొప్పున ఆయుష్ మెడికల్ ఆఫీసర్‌కు, రూ.20,000 చొప్పున డైటీషియన్‌కు, రూ.28,000 చొప్పున యోగా ప్రొఫెషనల్‌కు వేతనం చెల్లించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. సైకోసోషల్ కౌన్సెలర్‌కు ఒక్కో సెషన్‌కు రూ.500 చొప్పున చెల్లిస్తారని, సంవత్సరానికి కనీసం 200 విజిట్లు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పీజీ అర్హత కలిగిన ఆయుష్ మెడికల్ ఆఫీసర్ పోస్టుకు ఆయుర్వేద, యునాని, హోమియోపతి లేదా నాచురోపతిలో పీజీ డిగ్రీ కలిగి ఉండాలనీ తెలిపారు. ఆయుష్ మెడికల్ ఆఫీసర్ పోస్టుకు సంబంధిత ఆయుష్ వైద్య విధానంలో డిగ్రీతో పాటు నాలుగున్నర సంవత్సరాల కోర్సు, ఒక సంవత్సరం ఇంటర్న్‌షిప్ పూర్తి చేసి ఉండాలని, డైటీషియన్ పోస్టుకు బి.ఎస్సీ న్యూట్రిషన్ డిగ్రీ, సైకోసోషల్ కౌన్సెలర్ పోస్టుకు మాస్టర్ ఇన్ సోషల్ వర్క్ పీజీ డిగ్రీ ఉండాలని తెలిపారు. యోగా ప్రొఫెషనల్ పోస్టుకు నాచురోపతిలో డిగ్రీ లేదా నాచురోపతి అండ్ యోగిక్ సైన్సెస్‌లో డిప్లొమా కలిగి ఉండాలని పేర్కొన్నారు. 01.07.2026 నాటికి అభ్యర్థుల కనీస వయస్సు 18 సంవత్సరాలు, గరిష్ఠ వయస్సు 44 సంవత్సరాలు ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు ఐదు సంవత్సరాలు, దివ్యాంగ అభ్యర్థులకు పది సంవత్సరాల వయో పరిమితి సడలింపు ఉంటుందని పేర్కొన్నారు. అర్హత పరీక్షలో సాధించిన మార్కులకు 90 శాతం వెయిటేజీ, వయస్సు ఆధారంగా మరో 10 మార్కులు కేటాయించి మెరిట్ జాబితా రూపొందిస్తారని తెలిపారు. రోస్టర్ పాయింట్లకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్, పీజీ అర్హత కలిగిన ఆయుష్ మెడికల్ ఆఫీసర్ పోస్టుకు ఓపెన్ కేటగిరీ రోస్టర్ పాయింట్ కేటాయించినట్లు తెలిపారు. ఆయుష్ మెడికల్ ఆఫీసర్ మూడు పోస్టులకు వరుసగా ఓపెన్ కేటగిరీ, ఎస్సీ గ్రూప్-××, ఓపెన్ కేటగిరీ రోస్టర్ పాయింట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. డైటీషియన్, సైకోసోషల్ కౌన్సెలర్, యోగా ప్రొఫెషనల్ పోస్టులకు ఒక్కొక్కటి చొప్పున ఓపెన్ కేటగిరీ రోస్టర్ పాయింట్ కేటాయించినట్లు తెలిపారు. నోటిఫికేషన్‌లో పేర్కొన్న ఆయా పోస్టులకు కేటాయించిన రోస్టర్ పాయింట్లకు అర్హత కలిగిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హులైన అభ్యర్థుల నుంచి అక్టోబర్ 19 నుంచి అక్టోబర్ 26 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఖమ్మం జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని ఇన్‌వర్డ్ సెక్షన్‌లో అందజేయాలని సూచించారు. దరఖాస్తు ఫారాలు, ఇతర వివరాలు శనివారం జిల్లా అధికారిక వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంచనున్నట్లు మరిన్ని వివరాల కోసం ఆయుష్ జిల్లా ఇంచార్జీ డాక్టర్ పద్మావతి సెల్ నంబర్ 9247829717ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రైతుల ముసుగులో.. గోవుల అక్రమ తరలింపు

-వాహనాన్ని అడ్డుకొని.. గోవులను గోశాలకు తరలించిన స్థానిక యువకులు

కారేపల్లి అక్టోబర్ 16 మీ వార్త ప్రతినిధి



రైతుల ముసుగులో.. కొంతమంది వ్యక్తులు గోవులను వాహనంలో అక్రమంగా తరలిస్తుండగా.. స్థానిక యువకులు వాహనాన్ని వెంబడించి అడ్డుకున్న ఘటన కారేపల్లి - ఇల్లందు ప్రధాన రహదారిలోని సోలార్ ప్లాంట్ వద్ద శుక్రవారం చోటుచేసుకుంది.



ఖమ్మం ప్రాంతం నుంచి డీసీఎం వాహనంలో సుమారు 15 గోవులను, ఇల్లందు, మహబూబాబాద్ వైపు కొంతమంది వ్యక్తులు తరలిస్తుండగా. . గమనించిన కారేపల్లి యువకులు వాహనాన్ని వెంబడించి, సోలార్ ప్లాంట్ వద్ద అటకాయించారు. ఈ క్రమంలో సమాచారం అందుకున్న ఇల్లందు గో సంరక్షణ సమితి సభ్యులు, కారేపల్లి విశ్వహిందూ పరిషత్తు సభ్యులు ఘటనా స్థలానికి చేరుకొని. . గోవులను తరలిస్తున్న వ్యక్తులను నిడదీశారు. తాము రైతులమని చెప్పుతూ వంతనాలు లేని సమాధానాలతో పాటు, వారి వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో. . గోవులను వాహనంతో పాటు ఖమ్మంలోని గొల్లగూడెం గోశాలకు తరలించారు. ఈ కార్యక్రమంలో గో సంరక్షణ సమితి సభ్యులు ,విశ్వహిందూ పరిషత్తు సభ్యులు జంగా వెంకటేశ్వర్లు, వైభవ్ మనియార్ తదితరులు పాల్గొన్నారు.

# జీవకోటికి నీరే ప్రాణాధారం నీటిని ఆదా చేయండి.

- ఆహార వ్యర్థాన్ని నివారించండి. ప్లాస్టిక్ ను తిరస్కరించండి.

**కొత్తగూడెం అక్టోబర్ 16 మీ వార్త ఆర్ సి:** వాతావరణ సంరక్షణ మనందరి బాధ్యత. షేఖ్ అబ్దుల్ బాసిత్. జమాతే ఇస్లామీ హింద్ సభ్యులు. నీరు జీవకోటికి దేవుడిచ్చిన గొప్ప వరమని, దానిన పరిరక్షణ ద్వారా సాటి మానవులకు లాభం చేకూర్చే ప్రయత్నం చేయడమే అసలైన పుణ్య కార్యం అని జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. పవిత్ర శుక్రవారం సందర్భంగా చుంచుపల్లి మండలం రుద్రంపూర్ గ్రామ పంచాయతీ లోని "మస్జిద్ ఏ ఖుభా" ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఎల్ నీనో కారణంగా దేశంలోని పలు ప్రాంతాలు తక్కువ వర్షపాతం కారణంగా నీటి కొరతను ఎదుర్కొంటున్న తరుణంలో, నీటిని విచక్షణారహితంగా వాడటం తీవ్ర ఆందోళన కలిగించే విషయంగా మారిందని., ఇళ్లలో, బహిరంగ ప్రదేశాలలో మరియు మత సంస్థలలో నీటిని వృధాపోకుండా చూడడం కూడా ఒక పుణ్య కార్యామే అని అన్నారు. పదిహేను వందల సంవత్సరాల క్రితమే ప్రవక్త ముహమ్మద్ ( స) పారే సెలయేరు చెంతనే ఉన్న నీటిని వృధా చేయరాదని, వాటిలో మలమూత్ర విసర్జన చేయరాదని అంటే కలుషీతం చేయరాదు" అని హెచ్చరించారు. అవసరం లేకుండా చెట్లను నరకడమే కాదు, వాటి ఆకులు తేంచడం కూడా పాపమని, పరలోకం లో జవాబు చెప్పుకోవలసి ఉంటుంది" అని హెచ్చరించి వాతావరణం పరిరక్షణకు కృషి చేశారు. ప్లాస్టిక్ వినియోగం, అతిగా వాహన వినియోగం ద్వారా గాలి, భూమి, నీటి కాలుష్యము పెంచడం వల్ల సాటి మానవుల ఆరోగ్యం దెబ్బతినేలా చేయడం కూడా పాపమే అన్నారు. నమాజ్, రోజా, హజ్ లాంటి మతపరమైన బాధ్యత



కేవలం వ్యక్తిగత ఆరాధనకే పరిమితం కాదని, అందులో సహజ వనరుల పరిరక్షణ, బాధ్యతాయుతమైన వినియోగం మరియు ఇతరుల సంక్షేమం పట్ల శ్రద్ధ కూడా ఉంటాయని గుర్తు చేశారు. మనకు ప్రాణవాయువును ఇచ్చే ఒక చెట్టు నాటితే దానివల్ల మానవులు, పశువులు, పక్షులు ఎవరేవరి ప్రయోజనం కలుగుతుందో అన్నేసి పుణ్యాలు మీ ఖాతాలో వ్రాయబడతాయని తెలిపి చెట్లను నాటడం కూడా ఆరాధనే అని చాటి చెప్పిన ప్రవక్త ముహమ్మద్( స )బాటలో నడుస్తూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని కోరారు. నీటిని వృధా చేయకుండా, వాడిన నీటిని ఇంకుడు గుంతలలో నిల్వ చేయడం ద్వారా భూగర్భ జలాలు పెంచవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ ఇమామ్ మజ్హర్, అధ్యక్షుడు అజీజ్ ఖాన్, షబ్బీర్, షమీం, సోను బాయ్, మదార్, రఫీ, మున్నా, షఫీ, యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

# తేగడ శ్రీ విఘ్నేశ్వర ఆలయంలో వైభవంగా అక్షరాభ్యాస కార్యక్రమం

- మూలా నక్షత్రం సందర్భంగా సరస్వతీ దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు.. సన్నిధిలో చిన్నారులకు అక్షరాభ్యాసం

**తేగడ, అక్టోబర్ 16: మీ వార్తా ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తేగడ గ్రామంలోని శ్రీ విఘ్నేశ్వర ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. దసరా ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆరోవ రోజు మూలా నక్షత్రాన్ని పురస్కరించుకొని అమ్మవారిని శ్రీ సరస్వతీ దేవి అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది.

విద్యలకు అధిదేవత అయిన సరస్వతీ దేవి ఆశీస్సులతో తమ పిల్లలు విద్యాభ్యాసంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే ఆకాంక్షతో గ్రామస్తులు తమ చిన్నారులను అమ్మవారి సన్నిధికి తీసుకువచ్చారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో పలువురు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. చిన్నారులు విద్యాభ్యాసాన్ని శుభప్రదంగా ప్రారంభించాలనే ఉద్దేశంతో తల్లిదండ్రులు భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మూలా నక్షత్రం సందర్భంగా సరస్వతీ దేవి అవతారంలో కొలువుదీరిన అమ్మవారిని







దర్శించుకునేందుకు గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, పిల్లలకు విద్యాబుద్ధులు ప్రసాదించాలని ప్రార్థించారు. అక్షరాభ్యాస కార్యక్రమం అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మాట్లాడుతూ దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. చిన్నతనం నుంచే పిల్లల్లో విద్యపై ఆసక్తి పెంపొందించడంతో పాటు, దైవభక్తి, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.

అక్షరాభ్యాస కార్యక్రమానికి సహకరించిన దాతలు, కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలు, గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు. భక్తుల సహకారంతో దేవీ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# షెడ్యూల్ ప్రాంతంలో ప్లాట్ల పేరుతో కోట్లు దండుకుంటున్న... దళారులు

- మంత్రి అనుచరుడినశీటూ. ఇల్లందులో అడ్డగోలుగా అక్రమ వెంచర్ దందా!
- బొజ్జాయిగూడెంలో ఏజెన్సీ నిబంధనలు వర్తించవా..
- అధికారుల కనుసన్నల్లో అమ్మకాలు జరుతున్నట్లు అనుమానాలు..
- కొనుగోలుదారులు తస్మాత్ జాగ్రత్త!

**ఇల్లందు, అక్టోబర్ 16 .మీ వార్త ప్రతినిధి**

గార్ల మండలానికి చెందిన ఓ అధికార పార్టీ నేత మంత్రి అనుచరుడీనశీటూ ఇల్లందు మండలంలో అక్రమ ప్లాట్ల విక్రయానికి తెరలేపాడు.. షెడ్యూల్ ప్రాంతంలో నిబంధనలను పక్కనపెట్టి వెంచర్లు ఏర్పాటు చేసుకోవచ్చా? అనుమతులు ఉన్నాయో లేదో తెలియకుండానే అమాయక ప్రజలకు ప్లాట్లు కొనుగోలు చేస్తున్న పరిస్థితి. ఇల్లందు మండలం బొజ్జాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఈ వెంచర్ వ్యవహారం ఇప్పుడు ఎన్నో ప్రశ్నలకు తావిస్తోంది. వెంచర్‌కు అవసరమైన అనుమతులు, భూమి వినియోగానికి సంబంధించిన చట్టబద్ధత, లేఅవుట్ ఆమోదం వంటి అంశాలపై స్పష్టత లేకుండానే ప్లాట్ల విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ప్రతీ ఒక్కరికి సొంతింటి స్థలం ఉండాలనే ఆశ సహజం. కష్టపడి సంపాదించిన డబ్బుతో ఒక చిన్న ప్లాటు కొనుగోలు చేసి భవిష్యత్తుకు భరోసా ఏర్పరుచుకోవాలని ప్రతి కుటుంబం భావిస్తుంది. ఈ ప్రజల ఆశలనే కొందరు వ్యాపార అవకాశంగా మలుచుకుంటున్నారనే ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయి. వెంచర్ ఏర్పాటు చేయాలంటే సంబంధిత శాఖల అనుమతులు, ఆమోదిత లేఅవుట్, భూమికి సంబంధించిన హక్కు పత్రాలు, అవసరమైన ఇతర ధ్రువపత్రాలు పరిశీలించాలి. కానీ బొజ్జాయిగూడెం పరిధిలోని సదరు వెంచర్‌కు సంబంధించి ఈ అంశాలపై స్పష్టత ఉందా? అనుమతులు పొందిన తర్వాతే విక్రయాలు చేపడుతున్నారా? అనే ప్రశ్నలకు అధికారులే సమాధానం చెప్పాలి.




**మంత్రి పేరు చెప్పి ఒత్తిడి చేస్తున్నారా?**

వెంచర్ వ్యవహారంలో మంత్రి పేరు ప్రస్తావనకు వస్తున్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఈ అంశం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. రాజకీయ పలుకుబడిని ఉపయోగించి అధికారులపై ఒత్తిడి తెస్తున్నారా? లేక మంత్రి పేరు కేవలం వ్యక్తిగత ప్రయోజనాల కోసమే వినియోగిస్తున్నారా? అన్నది విచారణలో తేలాల్సి ఉంది. మంత్రి పేరు వినిపించిందనే కారణంతోనే ఆరోపణలను నిజమని భావించలేం. అదే సమయంలో, రాజకీయ పలుకుబడి మాటున నిబంధనల ఉల్లంఘన జరిగితే సంబంధిత అధికారులు ప్రేక్షకపాత్ర వహించకూడదు. ఆరోపణల్లో వాస్తవమెంత? అనుమతుల పరిస్థితి ఏమిటి? బాధ్యులెవరు? అనే అంశాలను నిష్పక్షపాతంగా పరిశీలించాలి.

**ఏజెన్సీ ప్రాంతంలో భూ లావాదేవీలపై నిఘా ఏదీ?**

ఇల్లందు పరిసర ప్రాంతాలు షెడ్యూల్డ్ ఏరియా పరిధిలోకి రావడంతో భూముల లావాదేవీల విషయంలో వర్తించే చట్టాలు, గిరిజన భూముల రక్షణ నిబంధనలు, సంబంధిత అనుమతులపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. భూమి ఉన్న ప్రాంతం, దాని స్వభావం, యాజమాన్య హక్కులు, వర్తించే చట్టాల ఆధారంగా ప్రతి లావాదేవీని పరిశీలించాలి. ముఖ్యంగా గిరిజనుల భూముల విషయంలో చట్టవిరుద్ధమైన బదలాయింపులు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి. బొజ్జాయిగూడెం పరిధిలోని ఈ వెంచర్‌కు సంబంధించి భూమి రికార్డులు, లేఅవుట్ అనుమతులు, విక్రయాల చట్టబద్ధతను పరిశీలించాల్సిన అవసరం ఉంది.

తక్కువ ధరకు ప్లాటు వస్తోందనో, పలుకుబడి ఉన్నవారు వెంచర్ నిర్వహిస్తున్నారనో, పరిచయస్తులు సూచించారనో తొందరపడి డబ్బులు చెల్లిస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉంది. ప్లాటు కొనుగోలు చేసే ముందు భూమి యాజమాన్య పత్రాలు, సంబంధిత శాఖల అనుమతులు, ఆమోదిత లేఅవుట్, సర్వే వివరాలు, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలపై స్పష్టత తీసుకోవాలి. అవసరమైతే న్యాయ నిపుణుల సలహా పొందాలి. కేవలం వెంచర్ నిర్వాహకులు చెప్పే మాటలను నమ్మి జీవితకాలపు సంపాదనను పెట్టుబడిగా పెట్టకూడదు.

**అధికారుల విచారణతోనే అసలు నిజాలు వెలుగులోకి!**

బొజ్జాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని సదరు వెంచర్‌పై జిల్లా రెవెన్యూ అధికారులు, సంబంధిత పంచాయతీ అధికారులు, పట్టణాభివృద్ధి లేదా లేఅవుట్ అనుమతులకు బాధ్యత వహించే శాఖలు సమన్వయంతో విచారణ చేపట్టాలి. భూమి రికార్డులు, అనుమతులు, విక్రయ పత్రాలు, వర్తించే ఏజెన్సీ ప్రాంత చట్టాలను పరిశీలించాలి. నిబంధనల ఉల్లంఘనలు నిర్ధారణ అయితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. అక్రమ విక్రయాలు జరుగుతున్నట్లు తేలితే బాధితులు నష్టపోకుండా తగిన చర్యలు చేపట్టాలి.

## సమీగౌడ్ ను సన్మానించిన వీరన్న.



**కారేపల్లి అక్టోబర్ 16 మీ వార్త ప్రతినిధి**

కేసముద్రం మండలానికి చెందిన మిత్రుడు సమీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, సమీ గౌడ్ ను తన నివాసంలో శుక్రవారం కలిసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా నియమితులైనందుకు సింగరేణి మండల నాయకులు అజ్మీరా వీరన్న. శాలువా కప్పి సన్మానించారు ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ సమీ గౌడ్ చిన్న తనం నుండే అనేక సేవా కార్యక్రమాలు చేస్తు ప్రజల మన్నలు పొందరని తెలిపారు. పేదవాళ్ల కోసం నిరంతరం కృషి చేస్తున్న వ్యక్తి అని, భవిష్యత్తులో ఎన్నో పదవులను అనుభవించాలని ఆకాంక్షించారు. సన్మానించిన వారిలో నాయకులు భూక్య రాంకిషోర్ ఉన్నారు.

## ఎస్ఆర్ డ బీజీఎన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో క్రీడాకారుడు పిల్లి రాజు,కు సన్మానం

**ఖమ్మం అక్టోబర్ 16 మీ వార్త బ్యూరో**



ఖమ్మం ఎస్ఆర్డ బీజీఎన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనంలో ప్రముఖ క్రీడాకారుడు, కళాశాల పూర్వ విద్యార్థి పిల్లి రాజును స్పోర్ట్స్ జ్యూరీ ఘనంగా సన్మానించింది. శుక్రవారం ఖమ్మంలోని కళాశాల ఆడిటోరియంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు, కవి, సీనియర్ జర్నలిస్టు నల్లమోతు తిరుమలరావు (ఎన్. తిర్మల్) అధ్యక్షతన జరిగిన ఈ సమ్మేళనానికి వివిధ రంగాలకు చెందిన సుమారు 500 మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు.రాజకీయాలు, శాస్త్ర సాంకేతిక రంగం, న్యాయ వ్యవస్థ, జర్నలిజం, సాహిత్యం, కళలు, విద్య, క్రీడలు తదితర రంగాల్లో ప్రతిభ కనబరిచిన ప్రముఖులు తమ అనుభవాలను పంచుకున్నారు. జ్ఞానమే సమాజాన్ని సరైన మార్గంలో నడిపించే ఇంధనం.. అనుభవాలే విలువైన పాఠాలు" అని వక్తలు పేర్కొన్నారు. పేద విద్యార్థులకు విద్యావకాశాలు కల్పించడంతో పాటు సామాజిక చైతన్యం, విద్యార్థి ఉద్యమాలకు కళాశాల అందించిన సేవలను వారు కొనియాడారు. క్రీడా రంగంలో విశేష ప్రతిభ కనబరుస్తూ, తన విజయాలతో కళాశాలకు గుర్తింపు తీసుకొస్తున్న పూర్వ విద్యార్థి పిల్లి రాజును ఈ సందర్భంగా స్పోర్ట్స్ జ్యూరీ సన్మానించింది. అలాగే, ఎస్ఆర్ డ బీజీఎన్ఆర్ కళాశాలను విశ్వవిద్యాలయంగా అప్‌గ్రేడ్ చేయాలని, జిల్లా కోర్టును తరలించిన పక్షంలో ప్రస్తుత కోర్టు భవనాల్లో ప్రభుత్వ న్యాయ కళాశాలను ఏర్పాటు చేయాలని పూర్వ విద్యార్థుల సంఘం తీర్మానాలు చేసింది.

## మళ్ళీ నేరాలకు పాల్పడనని ఎక్సైజ్ అధికారుల ముందు బైండోవర్ బాండ్



**ఇల్లందు ,అక్టోబర్ 16 .మీ వార్త ప్రతినిధి**

ఇల్లందు మండలం, ఒడ్డుగూడెం గ్రామానికి చెందిన ఇస్లావత్ జ్యోతి అనే మహిళ గుడుంబా తయారీ, విక్రయాల కేసులో గతంలో బైండోవర్ (Bond) అయ్యి, బాండ్ షరతులను ఉల్లంఘించినందుకు గాను ఆమె నుండి రూ. 30,000/-ల బాండ్ మొత్తాన్ని వసూలు చేసినట్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు. గతంలో అక్రమ గుడుంబా కేసులో పట్టుబడిన ఇస్లావత్ జ్యోతి, మళ్ళీ నేరాలకు పాల్పడనని ఎక్సైజ్ అధికారుల ముందు బైండోవర్ బాండ్ సమర్పించింది. అయితే, ఇటీవల ఆమె మళ్ళీ చట్టవిరుద్ధంగా గుడుంబా విక్రయాలకు పాల్పడుతున్నట్లు తేలడంతో, బైండోవర్ నిబంధనల ఉల్లంఘన కింద రూ. 30,000/-ల బాండ్ మొత్తాన్ని రికవరీ చేసి ప్రభుత్వ ఖాతాలో జమ చేయడం జరిగింది.

**హెచ్చరిక:** "ఇల్లందు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో అక్రమంగా గుడుంబా తయారు చేసినా, రవాణా చేసినా లేదా విక్రయించినా ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు.వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, బైండోవర్ నిబంధనలు ఉల్లంఘిస్తే బాండ్ మొత్తాన్ని వసూలు చేస్తాం మరియు పీడీ యాక్ట్ (గ్రణ ూాషి) వంటి తీవ్రమైన కేసులు నమోదు చేస్తాం."

గుడుంబా తయారీ, అమ్మకాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే ఎక్సైజ్ అధికారులకు తెలియజేయాలని ప్రజలను కోరడమైనది. సమాచారం అందించిన వారి వివరాలు ూవషతీవ్ గా ఉంచబడతాయి.

Sd/- ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (CI),ఢఇల్లందు ఎక్సైజ్ స్టేషన్.

## అంగన్‌వాడీ ఉద్యోగ నియామకాల్లో అక్రమాలు

## - బాధిత మహిళ ఆవేదన

- అడిగిన డబ్బులు ఇస్తే లోకల్ లేకుంటే నాన్ లోకల్ అంటారా... సరిత




**ఇల్లందు,అక్టోబర్ 16.మీ వార్త ప్రతినిధి**

పట్టణ పరిధిలోని సబ్జైల్ బస్తీ ఏరియా అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ పోస్టు భర్తీ ప్రక్రియలో తీవ్ర అక్రమాలు, అన్యాయం జరిగాయని సరిత అనే అభ్యర్థి ఆరోపించారు. అన్ని అర్హతలు, నివాస ఆధారాలు రేషన్ కార్డు, ఓటు కార్డ్ ,ఆధార్ కార్డు తదితరాలు ఉన్నప్పటికీ అధికారులు కావాలనే తన దరఖాస్తును తిరస్కరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను అంగన్‌వాడీ టీచర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోగా, సరైన సమయానికే నివాస ధ్రువీకరణ పత్రం (రెసిడెన్స్ సర్టిఫికెట్) సమర్పించినట్లు ఆమె తెలిపారు. అయితే ఆఫీసు అధికారులు దాన్ని పోగొట్టి, మొదట స్థానికురాలు కాదనే నెపంతో దరఖాస్తును తిరస్కరించారని వెల్లడించారు. ఆ తర్వాత మళ్ళీ దరఖాస్తు స్వీకరించిన, సూపర్‌వైజర్, సీడీపీఓ స్థాయిల్లో దర్యాప్తు ప్రక్రియలు పూర్తయిన తర్వాత కూడా, నన్ను స్థానికురాలు కాదు' అనే అబద్ధపు కారణంతో మళ్ళీ ఆమోదించలేదని ఆమె తెలిపారు. తనకంటే తక్కువ అర్హతలు ఉన్న వేరే ఏరియా (స్టాలిన్ నగర్) కు చెందిన అభ్యర్థిని ఎంపిక చేసి, ఇంటర్వ్యూకి పంపించారని సరిత ఆరోపించారు. ఉద్యోగం కేటాయించేందుకు లంచం డిమాండ్ చేశారని, డబ్బులు ఇవ్వకపోవడంతోనే తన దరఖాస్తును రిజెక్ట్ చేశారని అధికారుల తీరుపై మండిపడ్డారు.

ఈ విషయమై డీడబ్ల్యూఓ అధికారిని, జాయింట్ కలెక్టర్‌ను కలవడంతో పాటు 'ప్రజావాణి' కార్యక్రమంలో కూడా ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ స్పందించి తనకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో నిరాహార దీక్షకు దిగుతానని సరిత హెచ్చరించారు.

## కామేపల్లి లో భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు

- సరస్వతీ దేవి అవతారంతో దర్శనం
- మహిళల కుంకుమ పూజ, విద్యార్థులకు అక్షరాభ్యాసం
- సాంప్రదాయబద్ధంగా సరస్వతీ పూజ

**కామేపల్లి, అక్టోబర్ 16 మీ వార్త ప్రతినిధి :**

మండల కేంద్రమైన కామేపల్లిలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 6వ, రోజు శుక్రవారం దుర్గామాత సరస్వతీ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ





సందర్భంగా కామేపల్లి ఎంపీ సెంటర్ మందిరంలో మహిళలు,విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు.మహిళలు కుంకుమార్చన తోపాటు హోమంలో పాల్గొన్నారు. అదే విధంగా గురు హరి హర క్షేత్రం,రామకృష్ణా పురం లోని సువర్చల సహిత అభయాంజనేయ స్వామి దేవాలయాల్లో కుంకుమ పూజలు,విద్యా భ్యాసం నిర్వహించారు. భవాని మాత దీక్షాపరులు భక్తుల సందడితో గ్రామాల లో ఆధ్యాత్మిక వాతావరణ నెలకొన్నది.

## మద్దులపల్లి లో ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ

- అధిక సాంద్రత పత్తి సాగు విధానం పై అవగాహన కల్పించిన వ్యవసాయ అధికారులు
- పంటల సాగులో మెలకువలు పాటించాలి
- వైరా శాస్త్రవేత్త పావని, ఏవో తారా దేవి




**కామేపల్లి, అక్టోబర్ 16 మీ వార్త ప్రతినిధి :**

కామేపల్లి మండలం మద్దులపల్లి రైతు వేదికలో ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు శుక్రవారం శిక్షణను ఇచ్చా రు.సహజ వ్యవసాయం, కషాయాల తయారీ,విని యోగం,అధిక సాంద్రత పత్తి సాగు విదానం పై అవగాహ న కల్పించారు.అదే విధంగా భూసార పరిరక్షణ, నిర్వహ ణ,ఎల్‌నినో పరిస్థితుల్లో రబీ పంటల సాగు పై అవగాహ న కల్పించి చైతన్య పరచా రు.నీరు ఎక్కువగా అవస రం ఉండే పంటలు వరి, మొక్కజొన్న పంటలను వేయకూడదని,ఆరుతడి పంటలైన అపరాలు,నూనె గింజ పంటలు ,సజ్జలు, జొన్నలు వేసుకోవాలని కోరారు.ఈ రైతు శిక్షణ కార్యక్రమంలో మద్దులపల్లి సర్పంచ్ పి.నాగమణి, ఎఫ్ టి సి ఏవో లు ఇంటూరి భాస్కర్, శరత్ బాబు, కృషి విజ్ఞాన కేంద్రం వైరా శాస్త్రవే త్త పావని, స్థానిక ఏవో బి. తారా దేవి, బి టి యం ఆనంద రావు,నేచురల్ ఫార్మింగ్ ఏ ఈ ఓ లు బి. ఆర్.సి దాసరి అరుణ,నా చురల్ ఫార్మింగ్ వాలంటరీ జస్వంత్,రైతులు సామ మోహన్ రెడ్డి,గట్టికొప్పుల నారాయణరెడ్డి,అంబటి శ్రీనివాస్ రెడ్డి,బోయినపల్లి అశోక్ రెడ్డి,శ్యాంసుందర్ రెడ్డి,కాట్రాల రాంబాబు,మ న్నెని వెంకటేశ్వర్లు,కర్లపాటి రాజు తదితరులు పాల్గొన్నా రు.

# రోడ్డు ప్రమాదంలో క్షిదిరమైన కాళ్లను రక్షిశీచి ప్రాణాలు కాపాడిన వైద్యబృందం.

**ఖమ్మం,అక్టోబర్ 16,మీ వార్త ప్రతినిధి.**

యశోదా హాస్పిటల్స్ సోమాజిగూడలో క్లిష్టమైన పాలీట్రామా చికిత్సలో రోబోటిక్ ఖచ్చితత్వం మరియు అధునాతన లింబ్ సాల్వేజ్ సేవలు అందుబటులోకి తీసుకువచ్చారు. రోడ్డు ప్రమాదాలు భారతదేశంలో తీవ్రమైన గాయాలకు ప్రధాన కారణాలలో ఒకటిగా కొనసాగుతున్నాయి. ఇవి తరచుగా పాలీట్రామా అనే పరిస్థితికి దారితీస్తాయి అంటే ఒకే సమయంలో రోగికి అనేక ప్రాణాపాయ గాయాలు కలగడం. వీటిలో తీవ్రమైన ఓపెన్ ఫ్రాక్చర్లు మరియు నలిగిపోయిన అవయవాలు అత్యంత సవాలు కలిగించేవి, తరచుగా అవయవాన్ని తొలగించే పరిస్థితికి దారి తీస్తాయి.ట్రామా కేర్‌ను పునర్నిర్వచించేందుకు యశోదా హాస్పిటల్స్, సోమాజిగూడ తమ అధునాతన లింబ్ సాల్వేజ్ మరియు రీకన్‌స్ట్రక్షన్ కార్యక్రమాన్ని ప్రదర్శించింది. ఈ ప్రోగ్రామ్ అధిక ఖచ్చితత్వం గల రోబోటిక్ టెక్నాలజీని క్లిష్టమైన పునర్నిర్మాణ పద్ధతులతో సమన్వయం చేసి, గతంలో రక్షించలేనివి గా భావించిన అవయవాలను కూడా కాపాడుతుంది. సరిహద్దులను దాటుతూ రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ ఎండోస్కోపిక్ స్పైన్ సర్జరీట్రామా



చికిత్సతో పాటు, యశోదా హాస్పిటల్స్ ఎలక్టివ్ ఆర్థోపెడిక్ ప్రక్రియల్లో కొత్త ప్రమాణాలను స్థాపిస్తోంది. డాక్టర్ కిరణ్ కె రెడ్డి బాదం నాయకత్వంలో ఈ ఆసుపత్రి రోబోటిక్ సహాయంతో జాయింట్ రీప్లేస్‌మెంట్‌లో ముందంజలో ఉంది. ఈ సాంకేతికత మోకాలి మరియు నడుం శస్త్రచికిత్సల్లో సూక్ష్మ స్థాయి ఖచ్చితత్వాన్ని అందించి, ఇంప్లాంట్ సరైన అమరిక, తక్కువ ఎముక నష్టం, మరియు శస్త్రచికిత్స అనంతరం నొప్పి గణనీయంగా తగ్గడానికి సహాయపడుతుంది.అదనంగా, ఈ ఆసుపత్రి అధునాతన ఎండోస్కోపిక్ స్పైన్ సర్జరీలో కూడా ముందంజలో ఉంది. ఈ కీహోల్ విధానం ద్వారా చిన్న చీలికలతోనే డిస్క్ హెర్నియేషన్ మరియు స్పైనల్ స్టెనోసిస్ చికిత్స చేయవచ్చు. ఇది వెన్నెముక స్థిరత్వాన్ని కాపాడుతూ, రోగులు కొన్ని గంటల్లోనే నడవడానికి సహాయపడుతుంది. ఈ మినిమల్లీ ఇన్వేసివ్ విధానం వృద్ధులు లేదా ఇతర అనారోగ్య సమస్యలు ఉన్న రోగులకు కూడా సురక్షితంగా చికిత్స పొందే అవకాశాన్ని ఇస్తుంది.ఈ అభివృద్ధులపై మాట్లాడుతూ, యశోదా హాస్పిటల్స్, సోమాజిగూడలో సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కిరణ్ కె రెడ్డి బాదం తెలిపారు.ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స రంగం ఖచ్చితమైన సాంకేతికతతో విప్లవాత్మక మార్పులను చూసింది. రోడ్డు ప్రమాదంలో దెబ్బతిన్న అవయవం, జాయింట్ సమస్యలు, లేదా తీవ్రమైన వెన్నెముక సమస్యలు ఏవైనా కావొచ్చు మా దృష్టి అల్ట్రా–మినిమల్లీ ఇన్వేసివ్' చికిత్సపైనే ఉంటుంది. రోబోటిక్ మరియు ఎండోస్కోపిక్ పద్ధతులు మాకు అత్యంత ఖచ్చితత్వాన్ని ఇస్తాయి, ఇది రోగులకు వేగవంతమైన కోలుకోవడం మరియు మెరుగైన దీర్ఘకాలిక ఫలితాలను అందిస్తుంది. శస్త్రచికిత్స వల్ల కలిగే నష్టాన్ని తగ్గిస్తూ చలనాన్ని పునరుద్ధరించడం మా లక్ష్యం.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ.

- టిజిఓ ఖమ్మం జిల్లా మహిళా ఉద్యోగుల భాగస్వామ్యంతో ఘనంగా బతుకమ్మ సంబరాలు.
- ఖమ్మం జిల్లా జేఏసీ నాయకులు హాజరు.

**ఖమ్మం,అక్టోబర్ 16,మీ వార్త ప్రతినిధి.**

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, మహిళా విభాగం ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలను ఉత్సాహభరితమైన వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతితో మానవ జీవనానికి ఉన్న అనుబంధానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ, తెలంగాణ సంస్కృతి వైభవాన్ని చాటిచెప్పారు.టీజీఓ జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానంలో ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి ఉందని, పూలతో బతుకమ్మను పేర్చి ప్రకృతిని ఆరాధించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి పట్లకృతజ్ఞతాభావం, కుటుంబ సంక్షేమం, సమాజ శ్రేయస్సు వంటి విలువలను ఈ పండుగ ప్రతిబింబిస్తుందని కార్యక్రమంలో పేర్కొన్నారు. తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర స్థానిక పూలతో బతుకమ్మలను పేర్చడం తెలంగాణ గ్రామీణ జీవన సౌందర్యానికి, స్థానిక జీవవైవిధ్యానికి నిదర్శనమని తెలిపారు.టీజీవో కార్యదర్శి మోదుగు వేలాద్రి మాట్లాడుతూ బతుకమ్మ కేవలం పూల పండుగ మాత్రమే కాదని, తెలంగాణ మహిళల ఐక్యతకు, ఆత్మీయతకు, సామాజిక సమైక్యతకు ప్రతీక అని నిర్వాహకులు పేర్కొన్నారు. తరతరాలుగా మహిళలు తమ సంస్కృతి, సంప్రదాయాలను పాటల రూపంలో, ఆచారాల రూపంలో భావితరాలకు అందిస్తున్నారని, ఇటువంటి పండుగలు తెలంగాణ వారసత్వ సంపదను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. టీఎన్జీవో అధ్యక్షులు, జేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రభుత్వ పరిపాలనలో మహిళా ఉద్యోగులు నిర్వహిస్తున్న పాత్ర ఎంతో కీలకమైనదని, విధి నిర్వహణలో బాధ్యతలను సమర్థవంతంగా



నిర్వర్తించడంతో పాటు కుటుంబ, సామాజిక బాధ్యతలను కూడా సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్న మహిళల సేవలు అభినందనీయమని కార్యక్రమంలో వక్తలు పేర్కొన్నారు. ఉద్యోగినులు తమ దైనందిన విధుల ఒత్తిడిని పక్కనపెట్టి, ఒకే వేదికపై సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని బతుకమ్మ సంబరాలను జరుపుకోవడం మహిళా సాధికారతకు, పరస్పర సహకారానికి, ఆత్మీయ బంధాలకు నిదర్శనంగా నిలిచిందని తెలిపారు.టీజీవో మహిళ అధ్యక్ష కార్యదర్శులు, జి.ఉషశ్రీ, పి సుధారాణి మాట్లాడుతూఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు మహిళా ఉద్యోగుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు పరస్పర పరిచయాలను బలోపేతం చేస్తాయని, ఉద్యోగుల మధ్య స్నేహభావం, సహకారం, పరస్పర గౌరవం పెంపొందించడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఉద్యోగులందరూ కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ఒకే కుటుంబ సభ్యులుగా కలిసిమెలిసి ఉండటం ద్వారా కార్యాలయాల్లో సానుకూల వాతావరణం ఏర్పడుతుందని, సమిష్టి కృషితో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించవచ్చని తెలిపారు. వివిధ ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగ సంఘాల మధ్య ఐక్యత ఎంతో అవసరమని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అభిప్రాయపడ్డారు. ఉద్యోగుల సమస్యలపై సమిష్టిగా స్పందించడానికి, పరస్పర సహకారంతో ముందుకు సాగడానికి ఇలాంటి సాంస్కృతిక సమావేశాలు వేదికలుగా నిలుస్తాయని పేర్కొన్నారు.తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఉద్యోగుల వృత్తిపరమైన ప్రయోజనాలతో పాటు వారి సాంస్కృతిక, సామాజిక ఐక్యతకు ప్రాధాన్యతనిస్తూ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఉద్యోగుల మధ్య సోదరభావం, పరస్పర గౌరవం, సహకారం మరింత బలపడినప్పుడే సంఘటిత శక్తి పెరుగుతుందని, ఐక్యతతోనే ఉద్యోగుల సంక్షేమం, ప్రజాసేవ లక్ష్యాలను మరింత సమర్థవంతంగా సాధించవచ్చని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, భావితరాలకు మన పండుగల విశిష్టతను పరిచయం చేయడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఉద్యోగులందరూ ఐకమత్యంతో, పరస్పర సహకారంతో ముందుకు సాగుతూ, ప్రజలకు నిబద్ధతతో సేవలందించాలని ఆకాంక్షించారు.ఈ బతుకమ్మ సంబరాలకు కొనిదెన శ్రీనివాసరావు కార్యదర్శి టిఎన్జీవో, ప్రమీల డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్, నీరజ ప్రిన్సిపాల్, ప్రమీల అధ్యక్షులు జిజెఎల్ఏ, అసోసియేట్ అధ్యక్షులు మల్లెల రవీంద్ర ప్రసాద్, గంగవరపు నరేందర్ అసోసియేట్ అధ్యక్షులు, సూరంపల్లి రాంబాబు కోశాధికారి, ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సైదులు రంజాన్ ఎస్ టి యు రాష్ట్ర అధ్యక్షులు, కొండపల్లి శేషు ప్రసాద్ అధ్యక్షులు హౌస్ బిల్డింగ్ సొసైటీ, డాక్టర్ పి. విజయ్ కుమార్ కార్యదర్శి, తాలూరి శ్రీకాంత్ టీఎన్జీవో నాయకులు, కే రుక్మారావు అధ్యక్షులు హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్, కోడి లింగయ్య గౌరవాధ్యక్షులు ఫోర్త్ క్లాస్ అసోసియేషన్, బిక్కు అధ్యక్షులు, కాంపాటి వెంకటరమణ కార్యదర్శి, పొట్ట పెంజర్ రామయ్య , షేక్ రంజాన్ అధ్యక్షులు యుటిఎఫ్ , గ్రామపంచాయతీ అసోసియేషన్ గురుమూర్తి, నాగులు మీరా, ఎస్ సుధాకర్ అధ్యక్షులు మున్సిపల్ అసోసియేషన్, బుర్రి వెంకటేశ్వర్లు మున్సిపల్ అసోసియేషన్, టీజీవో నాయకులు కనపర్తి వెంకటేశ్వర్లు, కరుణశ్రీ, జి.రమేష్, మోదు వెంకటేశ్వర్లు, డాక్టర్ బురుగు శ్రీనివాసు, కరుణశ్రీ,అరుణ జ్యోతి, రాంబాబు డిపిఓ, ఎస్కే గౌస్, టీజీవోఖమ్మం జిల్లా వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ , ఖమ్మం జిల్లా నాయకులు, వివిధ శాఖల ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు, సంఘ ప్రతినిధులు తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళా ఉద్యోగులు సంప్రదాయ బతుకమ్మ పాటలతో, ఉత్సాహభరితమైన పాల్గొనికతో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక బతుకమ్మ పండుగ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్.

- ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్లో ఘనంగా ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ వేడుకలు.

**ఖమ్మం, అక్టోబర్ 16,మీ వార్త ప్రతినిధి.**

తెలంగాణ ఆత్మ గౌరవానికి, మహిళా లోకం జీవన విధానానికి ప్రతీక అయిన మహా పవిత్ర బతుకమ్మ పండుగ వేడుకలను ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ లో అత్యంత ఘనంగా నిర్వహించారు.బతుకమ్మ పండుగలో భాగంగా ఏడవ రోజైన నేడు వేపకాయల బతుకమ్మ వేడుకలను పార్టీ శ్రేణులు, మహిళానాయకులతో కలిసి ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమ కాలం నుండి మన సంస్కృతికి, సంప్రదాయాలకు పెద్దపీట వేయడం జరిగిందని గుర్తుచేశారు. బతుకమ్మ పండుగ కేవలం పూల పండుగ మాత్రమే కాదని, ప్రకృతిని ఆరాధించే మన సంస్కృతికి అద్దం పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఆడబిడ్డలంతా సుఖసంతోతులతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని గౌరమ్మను వేడుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఏ అధికారంలో ఉన్నా, లేకపోయినా ప్రజల మధ్యే ఉంటూ వారి సుఖదుఃఖాల్లో భాగస్వామ్యం అయ్యేది బిఆర్ఎస్ పార్టీయేనని, పండుగలను ప్రజలందరితో కలిసి ఘనంగా జరుపుకోవడం మన పార్టీ సంప్రదాయమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు, పోట్ల శ్రీనివాస్, మండల మరియు నగర పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, చాపలమడుగు రామ్మూర్తి, ప్రముఖ మహిళా నాయకులు పగడాల శ్రీవిద్య, బెల్లం ఉమా, బత్తుల రాధిక, పోట్ల కవిత, బుర్రి ఇందిరా తదితరులు పాల్గొన్నారు. అలాగే బత్తుల మురళి, ముత్యాల వెంకటప్పారావు, బిచ్చాల తిరుమలరావు, చుంచు విజయ్ కుమార్, సుబ్బారావు, పగడాల నరేందర్, బలుసు మురళీకృష్ణ, పొన్నం హరికృష్ణ, యలమద్ది రవి, నెమలికొండ దుర్గా చారి, వంశీ, రాజేష్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను దిగ్విజయవంతం చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను సమున్నతంగా చాటిచెప్పే బతుకమ్మ వేడుకలను ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఏడవ రోజైన నేడు వేపకాయల





బతుకమ్మను భక్తిశ్రద్ధలతో కోలాహలంగా జరుపుకోవడం జరిగింది.మహిళా లోకానికి అండగా నిలుస్తూ, వారి సంక్షేమం, ఆత్మగౌరవం కోసం బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పునరుద్ఘాటించారు.ఈ వేడుకల్లో వైరా నియోజకవర్గ నాయకులు, మండల, నగర అధ్యక్షులు, మహిళా నాయకులు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగాపాల్గొన్నారు.ప్రకృతిని, బంధాలను గౌరవించే మన సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని, తెలంగాణ సంస్కృతికి ప్రతీకలైన పండుగలను ఇలాగే ఐకమత్యంగా జరుపుకుంటూ ముందుకు సాగుదామని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పిలుపునిచ్చారు.

# శ్రీ సార్వజని శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో శుక్రవారం కొలువైన సరస్వతి అమ్మవారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.







**కోటగిరి :** కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ సర్వజనక దేవి నవరాత్రు ఉత్సవాలలో భాగంగా శుక్రవారం కొలువైన సరస్వతి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తిశ్రద్ధలతో విద్యార్థిని విద్యార్థులకు కుంకుమార్చనను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు సరస్వతి అమ్మవారిని రూపంలో దర్శనానికి వారి కోరుకున్న కోరికలు నెరవేరే విధంగా పిల్లలకు నోటు పుస్తకాలు పెన్నులను పంపిణీ చేశారు అనంతరం కుంకుమార్చన నిర్వహించారు. ఈరోజు ఉదయం మహా చండీ యాగాన్ని ప్రారంభించారు. ఈ చండీ హోమం వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ఈ చండీ యాగంలో పాల్గొన్నవారు 11 వేల రూపాయలు చెల్లించి భక్తులు వేగంలో కూర్చోడం జరిగింది. యాగానికి ప్రత్యేకంగా పర్ణశాల ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని మూడు రోజులపాటు నిర్వహిస్తామని తెలిపారు చివరి రోజున పూర్ణ హారతితో పూర్తవుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ యాగంలో పోతంగల్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూ ప్పల శంకర్ వారి కుటుంబ సభ్యులు, బీర్కూర్ గంగాధర్ వారి కుటుంబ సభ్యులు, కాయపల్లి బుగ్గరాజు వారి కుటుంబ సభ్యులు. కాయపల్లి శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులు. ఎస్ముల సాయిరాం వారి కుటుంబ సభ్యులు. తదితరులు కూడా యజ్ఞ హోమంలో పాల్గొన్నారు. మాలాధారణ వేసిన భక్తులందరికీ భక్తురాళ్లకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వారితోపాటు వచ్చిన భక్తులకు కూడా మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇది అంతా ఆలయ కాంపిటీ సభ్యులు నిర్వాహకమని 25 సంవత్సరాలు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇంత ఘనంగా ఏర్పాటు చేస్తున్నామని వారు తెలిపారు. శ్రీ సార్వజని దేవీ నవరాత్రి రజితో ఉత్సవాలకు నాయకులు గ్రామంలో ఉన్న పెద్దలకు ఎవరు దాతలు ఉన్నారు 5000 నుంచి ఇచ్చిన దాతలకు వారికి ఏమంటారను బహుకరించారు. ఏమంటావ్ పాటు అమ్మవారి ప్రసాదాన్ని కూడా అందజేశారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల మండలం నుంచి వచ్చిన భక్తులందరికీ ప్రత్యేక ఏర్పాట్లను కూడా చేశారు. ఇతర గ్రామాల నుంచి వచ్చిన వేద పండితుల కూడా ఆయా ఆలయాలను ఉండే విధంగా నిర్వహించారు. రాత్రిపూట విద్యార్థిని విద్యార్థులచే పిల్లలచే అమ్మవారి స్వరూపంతో సాంస్కృతిక కార్యక్రమాలను రకరకాలుగా ఎన్నో నిర్వహిస్తున్నారు. దేవి నవరాత్రుల నాటకాన్ని కూడా మూడు రోజుల పాటు నిర్వహించారు. నాటకం వేసిన వారిలో ఒకరికి అమ్మవారు పూనకం వచ్చింది. చాలామంది భయపడుతున్నాయి. ఒక అరగంట తర్వాత నార్మల్ స్థితికి వచ్చాడు. కోటగిరి శ్రీ సార్వజని క్ దేవీ నవరాత్రి ఉత్సవాలను ఇంత ఘనంగా జరుపుకుంటున్న అందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి మండలాల నుంచి విశేష స్పందన వస్తుంది. ఈ కార్యక్రమాలను చూడడానికి చాలామంది వస్తున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ విఠలేశ్వర ఆలయంలో శ్రీదేవి నవరాత్రుల ఉత్సవంలో పూజారి కులకర్ణి విజయ్, సంధ్య ,(సోనమ్మ) ఆలయ అర్చకులు కూడా చాలా శ్రమించి ఈ కార్యక్రమానికి విజయానికి ఎంతో కృషి చేశారని అన్నారు , రెండవ రోజు అమ్మవారి కులదీసిన 51 గాజులతో అలంకరించి ముస్తాబు చేసి చాలా ఘనంగా పూజలు నిర్వహించారు. ఇదంతా అర్చకురాలు సంధ్య , (సోనిమ్మ ) వారి వల్లనే ఇదంతా సాధ్యమైందని వారికి తోడు గ్రామంలో ఉన్న ముత్తైదువులందరూ సహకరించి విజయం చేకూర్చాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్. అనిల్, వేద పండితులు రాజమహారాజు, గజానంద్, కులకర్ణి, ఆనంద్, కులకర్ణి కృష్ణమోహన్. కులకర్ణి, దత్తాత్రేయ. బీర్కూర్ శ్యామ్. వడ్ల శ్యామ్. వడ్ల గజానంద్. అమ్మవారికి రోజువారి నిత్య కార్యక్రమంలో ప్రతిదీ తెలియజేస్తూ అన్ని కార్యక్రమాలను సక్కబడుతున్న కాపు కాంత శ్రీనివాస్. ఆయన వల్లనే ఈ కార్యక్రమాలు సమయానుకూలంగా బట్టి సెట్ చేసి పెట్టడం జరిగింది అని ఆయన తెలియజేశారు. అమ్మవారిని చూడడానికి కోటగిరిలో భక్తులు మహిళలు ఉదయం నుంచి రాత్రి వరకు ఎక్కువ దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమం మంగళవారం వరకు కొనసాగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ప్రతి ఒక్కరు వారు చేసిన కృషికి అలంకరణకు ప్రతి ఒక్కరు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యుత్ కోతలతో రైతులకు కన్నీరు పెట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**రైతులకు 15 గంటల పాటు నిరంతర విద్యుత్ అందించాలి**

**బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గూడెం బాలరాజు డిమాండ్**



**కామారెడ్డి :** విద్యుత్ కోతలతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడెం బాలరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం కామారెడ్డిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఈ వర్షాకాలంలో సన్నవరి పంట సాగు చేస్తే బోనస్ ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, ఇప్పుడు పంట కీలక దశలో ఉన్న సమయంలో విద్యుత్ కోతలు విధించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేసిందని గుర్తుచేశారు. ప్రస్తుతం బోరుబావుల వద్ద కనీసం ఎనిమిది గంటల పాటు కూడా సక్రమంగా విద్యుత్ అందడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం వరి పంట పొట్ట దశలో ఉందని, ఈ సమయంలో పంటకు తగినంత నీరు అందించడం ఎంతో అవసరమని బాలరాజు పేర్కొన్నారు. పంట చేతికి వచ్చే కీలక సమయంలో విద్యుత్ కోతలు విధిస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. కనీసం ఈ నెల రోజులైనా రోజుకు 15 గంటల పాటు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**విద్యుత్ కోతలు ఆపకపోతే ఆందోళనలు**

రైతులకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. విద్యుత్ కోతలతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఇస్రోజీవాడి సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ, ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు చెబుతున్నప్పటికీ మధ్యమధ్యలో విద్యుత్ నిలిపివేస్తున్నారని అన్నారు. దీంతో రైతులు బోరుబావుల వద్ద పంటలకు నీరు పెట్టేందుకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతులకు ఎలాంటి కోతలు లేకుండా విద్యుత్ అందించాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పాత హనుమండ్లు గోపి గౌడ్, అంజలి రెడ్డి, కోటాలపల్లి సర్పంచ్ ఆకుల శ్యాం కుమార్, ఇస్రోజీవాడి సర్పంచ్ చిందం మల్లేష్‌తో పాటు కామారెడ్డి మండలానికి చెందిన పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వేములవాడలో అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

**తీరొక్క పూలతో బతుకమ్మల పేర్పు..**

**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు**

**ప్రతీకగా ఆడపడుచుల వేడుకలు**

**వేములవాడ :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ సంబరాలు వేములవాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వివిధ గల్లీల్లో మహిళలు, చిన్నారులు, పెద్దలు ఎంతో ఉత్సాహంగా బతుకమ్మ పండుగను జరుపుకున్నారు. ఎటుచూసినా రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు, మహిళల సందడి, పండుగ వాతావరణం కనిపించాయి. ముఖ్యంగా పట్టణంలోని శాస్త్రి నగర్‌లో శివరామకృష్ణ టాకీస్ సమీపంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పూల పండుగ.. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయ వేడుక బతుకమ్మ పండుగ వచ్చిందంటే తెలంగాణ ఆడపడుచుల ఇళ్లలో ఆనందం వెల్లివిరుస్తుంది. ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలను సేకరించి, వాటిని అందంగా పేర్చి బతుకమ్మను సిద్ధం చేయడం ఈ పండుగలో ప్రత్యేకత. సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలు ఉదయం నుంచే తమ ఇళ్లలో పూలను పేర్చడంలో నిమగ్నమయ్యారు. గునుగు, తంగేడు, గులాబీ, చామంతి తదితర రంగురంగుల పూలను సేకరించి, ఒక్కో వరుసలో ఒక్కో రకమైన పూలను పేర్చి అందమైన బతుకమ్మలను తయారు చేశారు. పూల రంగులు, వాటి పరిమళాలతో ఇళ్లన్నీ పండుగ శోభను సంతరించుకున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు మహిళలు ఎంతో శ్రద్ధతో బతుకమ్మలను పేర్చి, తమ కుటుంబ సభ్యులతో కలిసి పండుగకు సిద్ధమయ్యారు. చిన్నారులు సైతం పెద్దలతో కలిసి పూలను సేకరించడం, బతుకమ్మలను పేర్చడంలో సహకరించడం విశేషం. తరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయాన్ని నేటి తరం పిల్లలకు పరిచయం చేస్తూ మహిళలు తెలంగాణ సంస్కృతి గొప్పతనాన్ని చాటిచెప్పారు. శాస్త్రి నగర్‌లో ప్రత్యేక సందడి వేములవాడ పట్టణంలోని శాస్త్రి నగర్ శివరామకృష్ణ టాకీస్ సమీపంలో మహిళలు బతుకమ్మలను అందంగా పేర్చి సంబరాలు నిర్వహించారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలతో మహిళలు, చిన్నారులు పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత సందడిగా మార్చారు. సంప్రదాయానికి ప్రాధాన్యతనిస్తూ, కుటుంబ సభ్యులు, ఇరుగుపొరుగు వారితో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, ఆత్మీయతకు ప్రతీకగా నిలుస్తుంది. కులమత భేదాలకు అతీతంగా మహిళలంతా ఒకచోట చేరి పండుగను జరుపుకోవడం ఈ వేడుక ప్రత్యేకత. ప్రకృతిలో లభించే పూలతో బతుకమ్మను పేర్చి పూజించడం ద్వారా ప్రకృతిని ఆరాధించే తెలంగాణ సంప్రదాయాన్ని మహిళలు కొనసాగిస్తున్నారు.

**తెలంగాణ అస్తిత్వానికి బతుకమ్మ ప్రతీక**

బతుకమ్మ అంటే పూలను పేర్చి పూజలు చేయడమే కాదు.. తెలంగాణ ఆడపడుచుల జీవితంలో భాగమైన సంస్కృతి, సంప్రదాయాల పండుగ. తంగేడు, గునుగు వంటి స్థానిక పూలతో పేర్చిన బతుకమ్మలు తెలంగాణ గ్రామీణ జీవన విధానాన్ని, ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధాన్ని ప్రతిబింబిస్తాయి. పెద్దలు పాటిస్తున్న ఆచారాలను చిన్నారులు నేర్చుకుంటూ ముందుకు సాగడం ఈ పండుగకు మరింత ప్రత్యేకతను తీసుకొస్తుంది. వేములవాడ పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో మహిళలు ఉత్సాహంగా సద్దుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడంతో పట్టణమంతా పండుగ కళ సంతరించుకుంది. పూల అందాలు, మహిళల ఆనందోత్సాహాలు, సంప్రదాయాల పట్ల గౌరవం కలగలిసి సద్దుల బతుకమ్మ వేడుకలను ఆహ్లాదకరంగా మార్చాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని ఈ సంబరాలు మరోసారి చాటిచెప్పాయి.



# రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలి

- పంట మార్పిడితో నేల సారవంతత పెంపు
- వ్యవసాయం లో స్థిరమైన ఆదాయం పొందాలి
- కామేపల్లి ఏవో తారా దేవి




**కామేపల్లి, అక్టోబర్ 16 మీ వార్త ప్రతినిధి :**

రైతులు యాసంగి సీజన్‌లో వరి,మొక్కజొన్న పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని మండల వ్యవసాయ అధికా రి బి.తారా దేవి కోరారు. కామేపల్లి మండలం మద్దులపల్లి రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యం లో శుక్రవారం ఆరుతడి పంటల సాగుపై నిర్వహించి న అవగాహన కార్యక్రమం లో ఏవో తారా దేవి రైతుల కు పలు సూచనలు చేశారు. ప్రత్యామ్నాయ పంటలు పెసర, మినుములు,ఇతర అనుకూల పంటల సాగుపై దృష్టి సారించాలని కోరారు. తక్కువ నీటి వినియోగంతో పంటల సాగు,పంటల మా ర్పిడి ద్వారా నేల సారవంత త పెంపు ఉంటుందన్నారు. సాగు ఖర్చులు తగ్గించుకోవ డం,వ్యవసాయంలో స్థిర మైన ఆదాయం పొందవ చ్చును అన్నారు.వ్యవసా య శాఖ అధికారుల సూచ నలు పాటిస్తూ,యాసంగిలో ప్రత్యామ్నాయ పంటల సా గుకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు సామ మోహన్ రెడ్డి,గట్టికొప్పుల నారాయణ రెడ్డి,అంబటి శ్రీనివాస్ రెడ్డి, బోయినపల్లి అశోక్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి,కాట్రాల రాంబాబు,మన్నెని వెంకటే శ్వర్లు,కర్లపాటి రాజు, ఏ ఈ ఓ లు శ్రీకాంత్,భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.ం

# జోగ్గూడెం లో మహా అన్నదానం

**కామేపల్లి, అక్టోబర్ 16 మీ వార్త ప్రతినిధి :**



కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామంలో కనకదుర్గమ్మ తల్లి వద్ద శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా సర్పంచ్ భూక్య సైదమ్మ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యం లో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సర్పంచ్ భూక్య సైదమ్మ లక్ష్మణ్,ఉప సర్పంచ్ జరపల అనిత గణేష్ నాయక్,వార్డు సభ్యులు జరపల అనూష, ధరావత్ బాలకృష్ణ,జరపల చరణ్ రాజ్,జరపల సరిత, బట్టు మురళి,బట్టు చందర్, వి.జ్యోతి,మాజీ ఎంపీపీ జరపల లక్ష్మణ్ నాయక్,హట్కర్ శంకర్, జరపలా పుల్ సింగ్ నాయక్,జరపల మోతి, ధరావత్ సుక్య, వినాయకు డు,అజ్మీర భీముడు, ఇస్లావత్ సామ్య,భూక్య పద్మ, జర్పుల హేమ్లు, జర్పుల తిలక్,బాలు,లకావత్ రాజేష్,రవీందర్, కళ్యాణ్, కుమార్ నాయక్,గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.

# మద్దులపల్లి లో గుండెపోటుతో శీలం వెంకన్న మృతి

- నివాళులర్పించిన సర్పంచ్ నాగమణి
- బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన సర్పంచ్
- పరామర్శించిన మండల బిఆర్ఎస్ నాయకులు

సామ మోహన్ రెడ్డి, కాట్రాల రాంబాబు

**కామేపల్లి, అక్టోబర్ 16 మీ వార్త ప్రతినిధి :**



కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామం లో గుండెపోటుతో శీలం వెంకన్న (67) శుక్రవారం మృతి చెందారు.వెంకన్న మృతదేహానికి సర్పంచ్ పడిగ నాగమణి నివాళు లర్పించారు.వెంకన్న మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.రూ. 5000 ఆర్థిక సహాయాన్ని కూడా అందజేశారు. వెంకన్న కుటుంబాన్ని పరామర్శించిన వారిలో బి ర్ ఎస్ పార్టీ మండల నాయకులు సామ మోహన్ రెడ్డి,కాట్రాల రాంబాబు, నాయకులు మొర్రి మేకల నాగయ్య,రెడ్డబోయిన రమే ష్,రుద్ర,పూర్ణ చంద్రరావు, సామ నర్సిరెడ్డి,సామ రవీం దర్ రెడ్డి,కాట్రాల కోటయ్య, వేద పాలాచారి,వరికొల్లు ముత్తయ్య,గడ్డం కోటయ్య, ఉప సర్పంచ్ గడ్డం వెంకటే శ్వర్లు తదితరులు ఉన్నారు.

# దమ్మపేట కాపుల బజార్లో వైభవంగా ఆరవ రోజు బతుకమ్మ సంబరాలు

- మహిళల ఆటపాటలతో మార్మోగిన బతుకమ్మ వేడుకలు.. డి ఏ వి విద్యార్థిని యువతేశ్వరి ప్రదర్శనకు విశేష స్పందన

**దమ్మపేట అక్టోబర్ 16 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలు దమ్మపేట కాపుల బజార్లో అంబరాన్నంటాయి. బతుకమ్మ పండుగలో భాగంగా ఆరవ రోజు వేడుకలను మహిళలు, యువతులు, వృద్ధులు ఎంతో భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మల చుట్టూ చేరిన మహిళలు సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతితో ముడిపడిన జీవన సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను తరతరాలకు అందించాలనే సంకల్పంతో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిభావంతో పూజలు నిర్వహించారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ కలిసిమెలిసి పాల్గొనడంతో కాపుల బజార్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ వేడుకల్లో దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, గ్రామస్తులు గుత్తి ఉష, వనమాల వసంతమాల, జయ, శకుంతల, పగడాల పద్మావతి తదితరులు పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా దమ్మపేట డీఏవీ పాఠశాల విద్యార్థిని వనమాల యుతేశ్వరి ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆమె ప్రతిభను మిగిలిన డి ఏవి స్కూల్ విద్యార్థినుల యొక్క క్రమశిక్షణను అక్కడి వారు అభినందించారు.

# విజయ్ దేవరకొండ బాక్సాఫీస్ పూనకం!

## 'రణబాలి' మూవీ రివ్యూ




చరిత్ర పుటల్లో మరుగునపడిపోయిన వీరుల కథలను వెండితెరపైకి తీసుకొచ్చి, వారి పోరాటాలను నేటి తరానికి పరిచయం చేయడం గొప్ప ప్రయత్నం. ముఖ్యంగా బ్రిటిష్ పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఆకలి బాధలు, కరువు కాటకాలు, దోపిడీ, అణచివేత వంటి అంశాలను భావోద్వేగాలతో మేళవించి చెప్పడం అంత సులభం కాదు. అలాంటి ఒక మరుగునపడిపోయిన వీరుడి జీవితాన్ని, పోరాటాన్ని తెరపై ఆవిష్కరించిన చిత్రమే 'రణబాలి'. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటించిన ఈ చిత్రానికి 'టాక్సీవాలా' ఫేమ్ రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వం వహించారు. బలమైన చారిత్రక నేపథ్యం, మానవీయ భావోద్వేగాలు, తిరుగుబాటు స్ఫూర్తి కలగలిసిన ఈ సినిమా ప్రేక్షకులకు ఎలాంటి అనుభూతిని అందించింది? భారీ అంచనాలతో వచ్చిన ఈ సినిమా అంచనాలని అందుకుందా? రివ్యూలో చూద్దాం.

**కథ**

బ్రిటిష్ పాలనలో మద్రాస్ ప్రాంతం తీవ్రమైన కరువును చూసిన కాలమది. రాయలసీమ ప్రాంతంలోని సింగనమల ప్రాంతానికి రక్షణగా ఉంటాడు భద్రమల్లన్న స్వామి. ఆ స్వామి ఆశీస్సులతో జన్మిస్తాడు రణబాలి (విజయ్ దేవరకొండ). తన పుట్టుకకు ఓ కారణం ఉంటుంది. తన ప్రజలను కరువు రాక్షసుడి నుంచి కాపాడటం తన కర్తవ్యం. బ్రిటిష్ జనరల్ ఆర్నాల్డ్ వోస్లూ రూపంలో వస్తాడు ఆ కరువు రాక్షసుడు. దేశంలో లేని కరువును సృష్టిస్తాడు. అన్నపూర్ణ అయిన ఈ దేశాన్ని ఆకలి చావులతో అలమటించేలా చేసి, ఇక్కడ పండిన ధాన్యపు రాశులను ఇంగ్లాండ్‌కు రవాణా చేసే పన్నాగం పన్నుతాడు. ఆ బ్రిటిష్ ఆకృత్యాల నుంచి రణబాలి తన ప్రజలను ఎలా రక్షించుకున్నాడు? ప్రజల ఆకలి తీర్చడానికి ఎలాంటి పోరాటం చేశాడనేది మిగతా కథ.

**విశ్లేషణ**

చరిత్రలో మరుగునపడిపోయిన ఓ వీరుడి కథ ఇది. ఒక వ్యక్తి పోరాటం వెనుక ఉన్న ప్రజల బాధలను, ఆ కాలపు సామాజిక పరిస్థితులను ఆవిష్కరించడంతో పాటు, కథలో భాగంగా భద్రమల్లన్న జానపద గాథను దర్శకుడు మేళవించిన తీరు ఆద్యంతం ఆకట్టుకునేలా ఉంటుంది. 'రణబాలి'లో ప్రధానంగా ఆకట్టుకునేది కథాంశం. దాని వెనుక ఉన్న మానవీయ కోణం. బ్రిటిష్ పాలనలో ప్రజలు ఎదుర్కొన్న దారుణమైన పరిస్థితులను దర్శకుడు కొన్ని సన్నివేశాల్లో హృదయానికి హత్తుకునేలా చూపించారు. కరువు కారణంగా ఆకలితో అలమటించే ప్రజలు, తమ కుటుంబాలను కాపాడుకోవడానికి వారు పడే తపన, జీవనం కోసం చేసే పోరాటం ప్రేక్షకులను భావోద్వేగానికి గురిచేస్తాయి. తెరపై కనిపించే సన్నివేశాలు, ప్రజల కన్నీళ్లు, వారి దుర్భర జీవితాలను ప్రతిబింబించే సన్నివేశాలు కథకు వాస్తవికతను తీసుకొస్తాయి. చరిత్రలోని ఒక చీకటి అధ్యాయాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే ప్రయత్నం ఈ చిత్రానికి ప్రత్యేకతను తీసుకొస్తుంది. రణబాలి పుట్టుక, భద్రమల్లన్న నేపథ్యం, ఊర్లో జాతర, అక్కడ రణబాలిపై జరిగిన దాడి, తొలి యాక్షన్ ఘట్టం.. ఇవన్నీ ప్రేక్షకుడిని కథలో లీనం చేస్తాయి. జయమ్మ పాత్రలో రష్మిక పరిచయం, పెళ్లి తర్వాత వచ్చే సన్నివేశాలు హత్తుకునేలా ఉంటాయి. ఇంటర్వెల్ సీక్వెన్స్ సినిమాకు మేజర్ హైలైట్‌గా నిలుస్తుంది. ఇంటర్వెల్ తర్వాత కూడా కథ మరింత తీవ్రతతో సాగుతుంది. బ్రిటిష్ వాళ్లు స్వాధీనం చేసుకున్న ఆహారాన్ని రణబాలి తిరిగి తీసుకొచ్చి ప్రజలకు అందించే ఎపిసోడ్‌లో అతని పోరాట స్ఫూర్తి మరో స్థాయిలో నిలుస్తుంది. ప్రీ క్లైమాక్స్‌లో వచ్చే ఎమోషనల్ సీన్స్ కదిలిస్తాయి. ఈ సన్నివేశాలు కథలోని మానవీయ భావోద్వేగాలను మరింత అందంగా ఆవిష్కరిస్తాయి. ఇక చివర్లో భద్రమల్లన్న స్వామి పాత్రను ఉపయోగించుకున్న తీరు థియేటర్లలో పూనకం తెప్పిస్తుంది.

**నటీనటుల నటన**

రణబాలి పాత్ర విజయ్ దేవరకొండ కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలిచిపోతుంది. నటుడిగా తనను మరో స్థాయిలో నిలబెట్టిన ప్రదర్శన కనబరిచారు. పాత్రలోని తీవ్రత, ఆవేశం, పోరాట స్ఫూర్తిని తెరపై అద్భుతంగా ఆవిష్కరించారు. యాక్షన్ సన్నివేశాలతో పాటు భావోద్వేగ సందర్భాల్లోనూ పాత్రకు పూర్తి న్యాయం చేశారు. రష్మిక జయమ్మ పాత్రలో సహజంగా కనిపిస్తూ మెప్పించారు. విజయ్ దేవరకొండతో ఆమెకు సంబంధించిన సన్నివేశాలు అందంగా, హత్తుకునే భావోద్వేగాలతో సాగుతాయి. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ సినిమాకు మంచి ఆకర్షణగా నిలుస్తుంది. ఈశ్వరి రావు పాత్ర కథకు మరింత బలాన్ని తెచ్చింది. బ్రిటిష్ జనరల్ ఆర్నాల్డ్ వోస్లూ పాత్రలో కావాల్సిన క్రూరత్వం కనిపించింది. కథలోని సామాజిక, చారిత్రక నేపథ్యానికి అనుగుణంగా మిగతా పాత్రలు కూడా తమ వంతు సహకారం అందించాయి.

**టెక్నికల్ విభాగం**

చరిత్రలో మరుగునపడిపోయిన ఒక వీరుడి కథను ఎంచుకోవడం, దాని వెనుక ఉన్న సామాజిక పరిస్థితులను తెరపైకి తీసుకురావడంలో రాహుల్ సాంకృత్యన్ అద్భుతమైన పనితీరు కనబరిచారు. ప్రజల బాధలు, తిరుగుబాటు స్ఫూర్తి, జానపద గాథ వంటి భిన్నమైన అంశాలను ఒకే కథలో చక్కగా మేళవించారు. కొన్ని భావోద్వేగ సన్నివేశాలను హృద్యంగా తెరకెక్కించడం ఆయన దర్శకత్వ ప్రతిభకు నిదర్శనం. బ్రిటిష్ కాలం నాటి పరిస్థితులను సంభాషణలు, సంఘటనల ద్వారా వాస్తవానికి దగ్గరగా తీయడం అభినందనీయం. చారిత్రక నేపథ్యానికి తగిన నిర్మాణ విలువలతో సినిమాను గ్రాండ్‌గా నిర్మించారు. కెమెరా వర్క్ కూడా టాప్ క్వాలిటీతో ఉంది. ఎడిటింగ్ ఇంకాస్త పదునుగా ఉండొచ్చు. అలాగే, అజయ్--అతుల్ కొన్ని చోట్ల మరింత బలంగా నేపథ్య సంగీతాన్ని ఇచ్చే అవకాశాన్ని చేజార్చుకున్నారనిపించింది.

**ప్లస్ పాయింట్స్**

**బలమైన చారిత్రక కథాంశం**

**విజయ్ దేవరకొండ పవర్‌ఫుల్ నటన**

**విజయ్ దేవరకొండ--రష్మిక మందన్న సన్నివేశాలు**

**ఇంటర్వెల్ సీక్వెన్స్, క్లైమాక్స్**

**భావోద్వేగ ఘట్టాలు**

**భద్రమల్లన్న జానపద గాథ**

**మైనస్ పాయింట్స్**

**అక్కడక్కడా నెమ్మదైన కథనం**

**నేపథ్య సంగీతం**

ఫైనల్‌గా: చరిత్రలో జరిగిన సంఘటనలను కమర్షియల్ హిస్టారికల్ ఫిక్షన్‌గా మలిచిన తీరు ఆద్యంతం ప్రేక్షకుడిని కట్టిపడేస్తుంది. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న, రాహుల్ సాంకృత్యన్ కెరీర్లలో ఈ చిత్రం గుర్తుండిపోయే స్థానాన్ని సంపాదించుకుంటుంది. బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించే అవకాశం పుష్కలంగా ఉంది.

**రేటింగ్: 3.5/ 5**

# రా అండ్ రస్టిక్ యాక్షన్ లవ్ స్టోరీతో రానున్న 'డానీ'.. నవంబర్ 13న గ్రాండ్ రిలీజ్!




టాలీవుడ్‌లో వైవిధ్యమైన కథాంశాలతో ప్రేక్షకులను అలరిస్తున్న యువ హీరో ఆశిష్ గాంధీ, టాలెంటెడ్ డైరెక్టర్ కళ్యాణ్‌జీ గోగణ కాంబినేషన్‌లో వస్తోన్న మోస్ట్ అంటెసిపేటెడ్ మూవీ 'డానీ'. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'నాటకం' సినిమా ఎలాంటి సంచలనం సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇప్పుడు అదే జోరుతో అంతకుమించిన ఇంటెన్సివ్ కంటెంట్‌తో ఈ కొత్త సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. రిజ్వాన్ ఎంటర్టైన్మెంట్, కళ్యాణ్‌జీ కంటెంట్ పిక్చర్స్ పతాకాలపై ప్రముఖ నిర్మాత రిజ్వాన్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. రొమాంటిక్, క్రైమ్, రా అండ్ రస్టిక్ జోనర్‌లో తెరకెక్కిన ఈ చిత్రంపై ట్రేడ్ సర్కిల్స్‌లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ఫస్ట్ స్ట్రైక్ ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను సొంతం చేసుకుంది. సినిమాలోని బోల్డ్ కంటెంట్, రా అండ్ రస్టిక్ మేకింగ్ స్టైల్ యూత్‌ను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సాధారణ ప్రేమ కథలకు భిన్నంగా, మనిషి జీవితంలో ఉండే అలవాట్లకు, అతను మనసారా కోరుకునే ప్రేమకు మధ్య జరిగే భావోద్వేగ సంఘర్షణే ఈ చిత్రానికి ప్రధాన హైలైట్ కానుంది. ఓ వ్యక్తి తన జీవితంలో అలవాటు చేసుకున్న పద్ధతులు అతని గమ్యభావితాన్ని ఎలా మార్చాయి? ఆ వ్యక్తి నిజమైన ప్రేమలో పడిన తర్వాత తన జీవితంలో ఎలాంటి పెనుమార్పులు వచ్చాయి? ఈ రెండు విభిన్నమైన ధోరణుల మధ్య నలిగిపోయే పాత్రల ప్రయాణం ఎలా సాగిందనే ఆసక్తికరమైన అంశాలతో ఈ సినిమాను అత్యంత సహజంగా తెరకెక్కించారు. ఈ చిత్రంలో ఆశిష్ గాంధీ సరసన సేజల్ గుప్తా హీరోయిన్‌గా నటిస్తుండగా, సోనాల్ సింగ్, అజర్ ఖాన్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. మేకర్స్ తాజాగా విడుదల చేసిన రిలీజ్ డేట్ పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీని మరింత పెంచేసింది. హీరో హీరోయిన్ల డిఫరెంట్ లుక్స్, పోస్టర్ డిజైన్ తీరు సినిమా నేపథ్యాన్ని కళ్లకు కట్టినట్లు చూపుతున్నాయి. ఈ చిత్రానికి టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ సాయి కార్తీక్ అందిస్తున్న బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ సినిమాకే ప్రధాన ఆకర్షణగా నిలవనుందని యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. ఏకే ఆనంద్ సినిమాటోగ్రఫీ, మణికాంత్ ఎడిటింగ్ బాధ్యతలు అద్భుతంగా నిర్వర్తించారు. కొల్లి గోపాల కృష్ణ సమర్పణలో వస్తోన్న ఈ చిత్రానికి ఖుషి, సుధాకర్ గోద సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. భార్గవ్ తోట ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, రామ్ సుంకర మరియు కళ్యాణ్‌జీ గోగణ యాక్షన్ కొరియోగ్రఫీ అందించగా, సాయిరామ్ జల్లా కో-డైరెక్టర్‌గా సేవలందించారు. రిథమ్ స్టూడియోస్ సౌండ్ డిజైన్ చేయగా, కోటి వర్క్స్ పబ్లిసిటీ డిజైన్స్ అందించారు. సాయి సతీష్ పీఆర్వోగా వ్యవహరిస్తున్నారు. అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ రా అండ్ రస్టిక్ రొమాంటిక్ క్రైమ్ డ్రామా 'డానీ' సినిమాను ప్రపంచవ్యాప్తంగా నవంబర్ 13న ఘనంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.



# 'కుంభ'లోని శక్తిని ఇప్పుడే తట్టిలేపాలని అనుకోవడం లేదు.. పృథ్వీరాజ్ బర్త్‌డేపై రాజమౌళి ట్వీట్

టాలీవుడ్ అగ్ర దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కిస్తున్న మోస్ట్ అంటెసిపేటెడ్ పాన్ వరల్డ్ మూవీ 'వారణాసి' సూపర్‌స్టార్ మహేష్ బాబు హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ ఒక శక్తివంతమైన పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. కాగా, తాజాగా పృథ్వీరాజ్ సుకుమారన్ పుట్టినరోజు సందర్భంగా రాజమౌళి ఆయనకు సోషల్ మీడియా వేదికగా ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పృథ్వీరాజ్ బర్త్‌డే సందర్భంగా రాజమౌళి చేసిన ట్వీట్ ప్రస్తుతం సినీ వర్గాల్లో, అభిమానులలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. "హ్యాపీ బర్త్‌డే పృథ్వీ. ఈరోజు నీలోని 'కుంభ'ను తట్టిలేపాలని నేను అనుకోవడం లేదు. ప్రపంచంపై తనదైన ముద్ర వేయడానికి తలరాతతో ముడిపడి ఉన్న కుంభ అతడు" అంటూ రాజమౌళి రాసుకొచ్చారు. 'కుంభ' అనేది 'వారణాసి' చిత్రంలో పృథ్వీరాజ్ పోషిస్తున్న పాత్ర పేరు కావడం విశేషం. ఈ చిత్రంలో మహేష్ బాబు సరసన ప్రియాంక చోప్రా జోనాస్ నటిస్తుండగా, పృథ్వీరాజ్ సుకుమారన్ రోల్ సినిమాకే హైలైట్‌గా నిలవనుందని సమాచారం.

# విజువల్ వండర్‌గా 'రామాయణం' కొత్త ట్రైలర్.. శ్రీరాముడిగా రణ్‌బీర్, రావణాసురుడిగా యశ్ అదుర్స్!



ఇండియన్ సినిమా చరిత్రలో భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న మైథలాజికల్ ప్రాజెక్ట్ 'రామాయణం: రైజ్ ఆఫ్ ఎ లెజెండ్' నుంచి మేకర్స్ కొత్త ట్రైలర్‌ను విడుదల చేశారు. హిందీతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఒకేసారి ఈ సరికొత్త ట్రైలర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. 'దంగల్' వంటి ఇండస్ట్రీ హిట్ సినిమాలను అందించిన ప్రముఖ దర్శకుడు నితేష్ తివారీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా విడుదలైన ఈ రెండో ట్రైలర్ సినిమాపై అంచనాలను నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్లింది. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడిగా కనిపించనుండగా, టాలీవుడ్ సెన్సేషన్ సాయి పల్లవి సీతాదేవి పాత్రలో అమాయకత్వంతో మెప్పించనున్నారు. ఇక రాకింగ్ స్టార్ యశ్ పవర్‌ఫుల్ రావణాసురుడి పాత్రలో భీకరంగా కనిపిస్తున్నాడు. ఇక ఈ చిత్రం మొదటి భాగం నవంబర్ 5, 2026న ప్రపంచవ్యాప్తంగా అట్టహాసంగా థియేటర్లలో విడుదల కానుంది. ఐమ్యాక్స్ ఫార్మాట్‌లోనూ విడుదలవుతున్న ఈ చిత్రం ఇండియన్ సినిమా స్థాయిని గ్లోబల్ స్థాయిలో నిలబెడుతుందని తాజా ట్రైలర్ స్పష్టం చేస్తోంది.

# వెంకీ, త్రివిక్రమ్ 'ఆదర్శ కుటుంబం' మరోసారి వాయిదా.?



టాలీవుడ్ ప్రేక్షకులతో పాటు విక్టరీ వెంకటేశ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న క్రేజీ కాంబినేషన్ సినిమా మరోసారి వాయిదా పడిన సంగతి తెలిసిందే. విక్టరీ వెంకటేశ్ కథానాయకుడిగా, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'ఆదర్శ కుటుంబం' (హౌస్ నంబర్ 47). ఈ సినిమాపై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే, గతంలో పలుమార్లు విడుదల తేదీ మారిన ఈ చిత్రం, తాజాగా అక్టోబర్ 9న థియేటర్లలోకి రావాల్సి ఉండగా.. మరోసారి వాయిదా పడటం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. సినిమా చివరి దశలో సాంకేతిక పనులు అనుకున్న సమయానికి పూర్తికాకపోవడంతోనే విడుదలను వాయిదా వేయాల్సి వచ్చిందని నిర్మాత నాగవంశీ వెల్లడించారు.